VISALANDHARA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 315 | విజయవాడ 8—2—1967 బుధవారం | 6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25 50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

కంకి-కొడవలి
గుర్తుకే
మీ వోటు
★
కమ్యూనిస్టు పార్టీ
ఎన్నికల గుర్తు

జాన్సన్ ఘాతుకాలకు అమెరికా మాతల నిరసన

వియత్నామ్‌లో అమెరికా తన తప్పులను దిద్దుకోవాలని సెనెటర్ ఫుల్‌బ్రైటు హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 7

వియత్నాంలో అమెరికా ఘాతుకకృత్యాలనూ, మారణ హోమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ రేపు ఇక్కడ అమెరికా సెనెటు విదేశాంగ కార్యాలయం ముందు 2 వేల మంది మహిళలు మరియూ [illegible] పాల్గొంటారు

మహిళా శాంతి సంస్థ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నది. వియత్నాంలో అమెరికా బాంబుదాడుల మూలంగా కష్టనష్టాలనుభవిస్తున్న వియత్నాం మహిళలు, పిల్లల పట్ల సానుభూతిగా ఈ యాత్రలో పాల్గొన్న మహిళలు ఆరోజు మౌనాహారం వర్తిస్తారు.

అమెరికా తప్పులను దిద్దుకోమని ఫుల్‌బ్రైట్ సలహా

కొలంబియా, ఫిబ్రవరి 7

వియత్నాం విషయంలో అమెరికా తాను చేస్తున్న తప్పులను దిద్దుకుంటేనే అమెరికా ప్రతిష్ఠ నిలబడుతుందని సెనెటర్ విలియం ఫుల్‌బ్రైట్ నిన్న ఇక్కడ చెప్పారు.

అమెరికా సెనెట్ విదేశ సంబంధాల కమిటీ చైర్మన్ ఫుల్‌బ్రైట్ నిన్న ఇక్కడ ఒక ఉపన్యాసంలో అమెరికా వియత్నాం విధానాన్ని నిశితంగా విమర్శిస్తూ" వియత్నాంలో వాస్తవంగా ప్రమాదంలో పడింది అమెరికా భద్రతకాదు దాని గౌరవ ప్రతిష్ఠలే పంటగలిసి పోతున్నాయి" అని అన్నారు.

వియత్నాం శాంతిసాధనకు తాను ప్రతిపాదించిన 8 సూత్రాల కార్యక్రమాన్ని పునరుద్ఘాటిస్తూ అమెరికా ఈ కార్యక్రమాన్ని అనుసరించడం ఉత్తమమని విజ్ఞప్తి చేశారు. సైగాన్ ప్రభుత్వం జాతీయ విముక్తి సంఘటనతో సంప్రదింపులకు పూనుకోవాలని, సైగాన్ మీద, అమెరికాలు పోరాట విరమణ ప్రతిపాదనలు చేయాలని, ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడులు ఆపాలని ఈ 8 సూత్రాల కార్యక్రమంలో ఫుల్‌బ్రైట్ సూచించారు.

ఐ. రా. స. ప్రణాళికను అమెరికా పూర్తిగా అతిక్రమిస్తున్నదని ఆయన అన్నారు.

ఆయన అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌పేరు ప్రస్తావించకుండా అమెరికా విదేశాంగ శాఖలోని ఉన్నతాధికారులు రెండు రెండు కలిపితే 11 సాధించాలని ప్రయత్నిస్తున్నారని నిశితంగా విమర్శించారు

హిట్లర్ దురాక్రమణను అడ్డుకొనడానికి తక్షణమే రంగంలో దిగనందుకు ఎంత నష్టం వచ్చింది? వియత్నాంలో జోక్యం పుచ్చుకోకుండా వుంటే అంత నష్టం వాటిల్లుతుందన్న అమెరికా విదేశాంగ శాఖ వాదనను ఆయన విమర్శించారు.

అమెరికా ప్రజాస్వామ్య సంప్రదాయానికీ, సూత్రాలకూ తగని పోరాటం వియత్నాంలో అమెరికా కొనసాగిస్తున్నదనే విషయాన్ని అమెరికా ప్రజాసీకం రోజు రోజుకూ ఇనుమిక్కిలిగా గ్రహిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రపంచదేశాల అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా 2000 కోట్ల డాలర్ల సహాయం చేస్తుండగా ఒక్క వియత్నాం యుద్ధానికే అమెరికా ఈ ఏడాది 2000 కోట్ల డాలర్లను ఖర్చుపెడుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల్లో ఆకలితో, కష్టాలతో, రోగాలతో ప్రజాసీకం పడుతున్న దారుణకరంగా వియత్నామ్‌లో వియత్నాంగ్ పరిపాలన 10 రెట్లు ప్రయోజకరమైనదని మనం విశ్వసిస్తామా? అని ఆయన ప్రశ్నించారు.

ఉథాంట్‌తో శ్రీ సారాబాయి భేటి

న్యూయార్క్, ఫిబ్రవరి 6

భారత అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ విక్రమ్ సారాభాయి యీ రోజు ఐ. రా. స ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకొని కొంతసేపు సంభాషణలు జరిపారు.

శ్రీ సారాభాయితోపాటు బ్రాసలోని భారత దేశ శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి కూడా ఉథాంట్‌ను కలుసుకున్నారు.

వాతావరణంలో అణుపరీక్షలవల్ల రాగల దుష్పరిణామాల గురించి పరిశీలించడానికి ఏర్పాటయిన శాస్త్రవేత్తల బృందంలో పాల్గొనడానికి శ్రీ సారాభాయి న్యూయార్క్ వచ్చారు.

విద్యుత్ కార్మిక సమ్మెకు ప్రజల సహకారం

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఏ. వెంకటేశం విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఫిబ్రవరి 6.

నేటికి 9 రోజులుగా ఆంధ్రరాష్ట్ర విద్యుత్ కార్మికులు తమ న్యాయ సమ్మతమైన కోర్కెల సాధనకు సాగిస్తున్న సమ్మెను బలపర్చవలసిందిగా ఆంధ్రరాష్ట్ర విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. వెంకటేశం నే డిక్కడ ఒక ఇంటర్వ్యూలో ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

వివిధ ప్రాంతాలలో విద్యుత్ వాడకందారులను కార్మికులపైకి పురిగొల్పే పద్ధతులలో అధికార్లు రెచ్చగొట్టే వైఖరి అవలంబించినందుకు ఆయన తన తీవ్ర నిరసనను తెలియజేశారు.

అధికారులు కార్మికులపై చేసే ఆరోపణలను నమ్మవద్దని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల లక్ష్యం విద్రోహకర వైఖరివాదనకాదు తెలిపారు.

శ్రీ వెంకటేశం, విశాఖపట్టణం రీజినల్ కార్యదర్శి శ్రీ సయ్యద్ హుసేనులా, నిజామాబాద్ రీజినల్ కార్యదర్శి శ్రీ పట్టాభి గోదావరి జిల్లాలో సర్కిలింగ్ కార్మికుల కనీస సమస్యల పట్ల వైఖరిని అనుసరిస్తున్నమొండి వైఖరిని కార్మికులకు వివరించారు.

విద్యుత్ బోర్డు చైర్మన్ ప్రకటనను నిరసన

కార్మికులు అధిక వేతనాలను, అధిక కనుపుశక్యాన్ని డిమాండ్ చేస్తున్నారని విద్యుత్‌బోర్డు చైర్మన్ ఇటీవల చేసిన ప్రకటనను శ్రీ వెంకటేశం ఖండిస్తూ ఆ ప్రకటన వాస్తవాన్ని తప్పు పట్టారు కార్మికులు తప్పు మరొకటి కాదన్నారు. విద్యుత్‌బోర్డులోని ఎస్. జి. వోలను యిస్తున్న కేంద్ర కనుపు శక్యాన్ని విద్యుత్ కార్మికులకూడా యివ్వాలని మాత్రమే యూనియన్ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

డెప్రిసియేషన్ ఫండ్సును తరిగి వేయాలని స్థానిక అధికారుల వద్దకు వెళ్ళిన వాడకందార్లను కార్మికుల వైపుకు పురిగొల్పే వైఖరిని అనుసరిస్తున్నందుకు తీవ్ర నిరసనను తెలుపుతూనూ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, పాలకొల్లులలో కార్మికుల సహోద్యోగులు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ ఖండించాయి అధికారుల అవివేకపు చర్యలవల్ల కార్మికులు చాలా ఆందోళన వ్యక్తంచేశారు. ఇలాంటి దుర్యోధనను సరిదిద్దుకోవాలని స్థానిక అధికారులను హెచ్చరిస్తూ తీర్మానాలు చేశారు.

పారిశ్రామిక ప్రజాస్వామ్యపరిరక్షణకొరకు అన్నింటిలో కర్మిస్తుంటే ఆ సమ్మె లక్ష్యం గానే వస్తే, ప్రభుత్వం ఆయన [illegible] రించిన మొండి వైఖరి మూలంగానే సమ్మెను సాగిస్తున్నామనీ ఆ సమావేశాలలో తీర్మానాలు చేశారు. ప్రభుత్వం తమ కోర్కెలను ఆమోదించడానికి కార్మికులకు పూర్తి సహకారం ఇవ్వవలసిందిగా ప్రజానీకాన్ని అభ్యర్థించారు.

గ్రేడ్ యూనియన్లకు విజ్ఞప్తి

విద్యుత్ కార్మికులు సాగిస్తున్న ఈ పోరాటానికి హృదయపూర్వక సహకారాన్ని అందివ్వవలసిందిగా సోదర కార్మిక సంఘాలను కోరుతూ పలు ప్రదేశాలలో జరిగిన సమావేశాలు తీర్మానించాయి.

శ్రీ వెంకట సుబ్బయ్య అభినందనలు

విజయవాడ, జనవరి 7

గత పది రోజులుగా అత్యంత పట్టుదలతో సమ్మె సాగిస్తున్న విద్యుత్ కార్మికులను కృష్ణాజిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ మొవ్వ వెంకటసుబ్బయ్య అభినందనలు తెలుపుతూ ఒక ఎత్తైన ప్రకటన చేశారు.

ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు విఫలమయినప్పటికీ సమ్మెను కార్మికులు శాంతియుతంగా జరుపవలసి చేశారని, ఇక ముందుకూడా ఎటువంటి నష్టలింపు లేకుండ సమ్మెను జరుపవలసి చేయాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

శ్రీ చలపతిరావు ప్రకటన

ముఖ్యమంత్రితో జరిగిన సంప్రదింపులు విఫలమయినందున విద్యుత్ కార్మికుల సమ్మెను కొనసాగించడానికి రాష్ట్రసంఘం నిర్ణయించిందని శ్రీ యస్. చలపతిరావు నే డిక్కడ ప్రకటన చేశారు.

విద్యుత్ ప్రసారానికి సంబంధించి అంతరాయాలను కార్మికులు ఎంత మాత్రం రాకుండా కాని సమ్మెత్వమే దాన్ని ఆపగలిగి వుంటుందని ఆయన తెలిపారు.

విజయవాడలో వాతావరణం పోటీగా వున్నదని నిన్న వాతావరణ పరిశోధక సంస్థ తెలిపింది.

సాగరం కు మరో కోటి రూపాయలు

కేంద్రంనుంచి రుణం విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

కేంద్ర జలవిద్యుత్ శాఖ నాగార్జున సాగర్‌ప్రాజెక్టు నిర్మాణంక్రింద వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఖర్చుకోసం నేడు మరో కోటి రూపాయల రుణం విడుదల చేసింది.

1965-66 వరకూలా కేంద్రం యీ ప్రాజెక్టు కోసం ఆంధ్ర ప్రభుత్వానికి రు. 124.16 కోట్ల మొత్తం యివ్వడం జరిగింది.

ఈ మొత్తం 30 సంవత్సరాల రుణ పరిమితి క్రింద మంజూరు చేయబడింది నూటికి 5.75 వంతున వడ్డీ వసూలుంది మొదటి 10 సంవత్సరాల్లో వాయిదాలు వడ్డీ చెల్లించాలి. 11 వ సంవత్సరం నుంచి 20 సంవత్సరాల్లో సమాన వాయిదాల్లో అసలు తీర్చుకోవాలి.

కిస్తీల చెల్లింపు సకాలంలో జరగకపోతే, వడ్డీపైన మరో 2½ శాతం పెనాల్టీ వసూలు చేస్తారు.

ఎన్నికలశాఖ ప్రతినిధి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7

జనరల్ ఎన్నికల్లో రాష్ట్రంలో అవసరమైన 4 కోట్ల 20 లక్షల బ్యాలట్ పత్రాలు ముద్రించడానికి ఆంధ్ర రాజధానిలోని మూడు ప్రభుత్వ ప్రెస్సులలోనూ అహోరాత్రులు పని జరుగుతున్నది.

ఎన్నికల సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో నిమగ్నులై వున్నారు.

గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్, సెక్రటేరియట్ ప్రెస్, గవర్నమెంటు తెలుగు ప్రెస్‌లలో 30 ప్రింటింగ్ యంత్రాలతో ఈ బ్యాలట్ పత్రాలను అచ్చువేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ సమ్మెను ఉపసంహరించిన పిమ్మట జనవరి 30 వ తేదీ రాత్రి నుండి బ్యాలట్ పత్రాల ముద్రణ ప్రారంభమైంది.

రాష్ట్రంలోని 23 పేజీకుపైగల పోలింగ్ కేంద్రాలకు చాలా ముందుగానే ఈ బ్యాలట్ పత్రాలు పంపించబడతాయని ఎన్నికల శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జాతీయ చాంపియన్‌షిప్‌ను సాధించిన రైల్వే ఫుట్‌బాల్ జట్టును దక్షిణ మధ్య రైల్వే మండల స్పోర్ట్స్ అసోసియేషన్ ఈ రోజు సాయంత్రం సన్మానం జరిపింది.

పదవులకై పరుగు

కాంగ్రెసుకంటే పటిష్టమైనపార్టీ మరొకటి లేదని శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ కార్మికులకు శ్రీ గౌడ్ ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 6

వారం రోజుల్లో 4 కోట్ల బాలట్ కాగితాలను ముద్రించి రికార్డు సృష్టించిన రాష్ట్రప్రభుత్వ ప్రెస్ కార్మికుల్ని ప్రశంసిస్తూ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ నేడొక ప్రకటన చేశారు.

ఇంతపెద్ద సంఖ్యలో బాలట్ పేపర్లను ముద్రించడంలో పనివారు ప్రదర్శించిన నైపుణ్యం, దీక్ష ప్రశంసించదగ్గదని అన్నారు. ఆయనింకా యిలా అన్నారు.

"ఈసందర్భంలో ప్రభుత్వాధికారులకు ఒక విషయాన్ని జ్ఞాపకంచేయక తప్పదు 4 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె పరిష్కారంకోసం మేము 21 న రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు బాలట్ పేపర్ల ముద్రణగురించి కంగారు పడనవసరం లేదని అధికారులు చెప్పారు. వారం రోజుల్లో ఆ పని చేయగలమని చెప్పారు.

దొంగ కూపీలను సమ్మె సందర్భంలో ప్రయోగించడంవల్ల ప్రయోజనం పూర్తిగనే వాస్తవాన్ని అధికారులు ఈ నాటి కయినా గుర్తించి వుండాలి.

సమ్మెను ఎటువంటి దీక్ష పట్టుదలతో చేశారో అదే పట్టుదలతో స్ట్రింటింగ్ పనిని కార్మికులు చేశారు."

బొంబాయి రేవులో 31 ఓడలు బంద్

నావికుల సమ్మె 3వ రోజు సాగిన ఫలితం

బొంబాయి, ఫిబ్రవరి 7

పోర్ట్ ట్రస్టు నావికుల నిరవధిక సమ్మె కారణంగా మూడో రోజు కూడా కొనసాగటంతో బొంబాయి రేవులో 31 ఓడలు కదల లేక యీ రోజు బంద్ అయినాయి

డాక్‌లలో 17 ఓడలు వచ్చి కూడా వుండిపోయాయి 14 ఓడలు సముద్ర మధ్యలో నిలబడి వున్నవని ట్రస్టు ప్రతినిధి అన్నారు.

వేతనాలను పెంచాలని, సర్కిలు పరిష్కరించు పెంచుగు సర్వాలని నావికులు సమె చేస్తున్నారు.

ట్రస్టుకుంచి ఎటువంటి సమాధానం రాని దృష్ట్యా, ఏ విజ్ఞప్తి చేసినా, అసలు ఏ ఓడను కదపరాదని నావికులు నిర్ణయించుకున్నారని యూనియన్ ప్రతినిధి ఈ రోజు విద్యార్థులు పత్రికలవారితో చెప్పారు.

గతరాత్రి యూనియన్ నిర్ణయంమేరకు సోవియట్ యూనియన్ వచ్చినరక్షణ సామగ్రి ఓడను మరో యాత్రికుల ఓడను కదపటానికి నావికులు పూనుకుంటున్నారని చెప్పారు.

1965 నుంచి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ట్రస్టు తమ సంగతి పట్టించుకోవటం లేదని నావికులు అన్నారు.

మరో రెండు రష్యా గోధుమ ఓడలు భారత్ పయనం

మ్యాసో, ఫిబ్రవరి 6

భారత దేశానికి సోవియట్ ప్రభుత్వం కాన్కూగా యిచ్చిన గోధుమల్లోని 25 వేల టన్నుల సరుకుతో రెండు ఓడలు ఈ రోజు నల్ల సముద్ర తీరం నుండి భారత దేశానికి బయలుదేరాయి.

యిదివరకు రెండు ఓడలు బయలుదేరాయి. మరో ఏడు ఓడలు ఈనెలలో భారతదేశాన్ని చేరతాయి. మిగతాని మార్చిలో వస్తాయి.

మొత్తం 2 లక్షల టన్నుల గోధుమను సోవియట్‌యూనియన్ కాన్కుగా యిచ్చింది.

కేరళ ప్రతిపక్షాల ఐక్యసంఘటన విశిష్టత

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

మంగుళూరు, ఫిబ్రవరి 7

కేరళలో ఏర్పడిన 7 ప్రతిపక్షాల ఐక్యసంఘటన కేవలం కాంగ్రెసును ఓడించటానికి ఏర్పడిందికానీ, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని పెకలించివేయటానికి రూపొందే జాతీయ ఐక్యసంఘటనకు యిది నాంది అని శ్రీ నంబూద్రిపాద్ నే డిక్కడ అన్నారు.

సేశవ్యాపితంగా ప్రజాస్వామిక శక్తుల మధ్య ఐక్యత సాధించాలనే పోరాట క్రమక్రమంగా బలపడుతుందని చెప్పారు.

ప్రజాస్వామిక శక్తుల మధ్య ఐక్యత సాధించటం ఏలా సాధ్యమో? తెల్పటానికి కేరళ ఉదాహరణని చెప్పారు.

కేరళలో కాంగ్రెసును చిత్తుగా ఓడించటం. చారిత్రకజాతీయకర్తవ్యమని నంబూద్రిపాద్ అన్నారు.

గుంటూరుకు క్రాసుబార్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్ ఫిబ్రవరి 7

ఆటోఎక్స్ఛేంజికంటే ఆధునాతనమయిన, క్రాసుబార్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని గుంటూరులో నిరిస్తామని పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ చెప్పారు.

1968 ప్రారంభంలో ఈ ఎక్స్ఛేంజి పని ప్రారంభిస్తుందని అన్నారు.

ఈ ఎక్స్ఛేంజివల్ల ట్రంక్‌కాల్సు మరా వినియోగదారు సకాలంలో డయల్ చేసుకోవచ్చు.

భవన నిర్మాణం 30 శాతం పూర్తయ్యిందనీ, యంత్రాలు అమర్చే పని వచ్చే నెల నుండి మొదలవుతుందని అన్నారు.

సర్కిలులో గత 15 రోజుల్లో 12 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు కొత్తగా ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు.

హర్యానాలో 65 తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థులు

చండీఘడ్, ఫిబ్రవరి 7

హర్యానాలోని శాసనసభ స్థానాల్లోని 90 మంది కాంగ్రెస్ అధికార అభ్యర్థుల్లో 65 మందికి తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థులు ప్రతిపాదన ఈనెలా ఎన్నికల్లో ఎదురయ్యింది. 9 లోక్‌సభ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కు తిరుగుబాటువార్లు ప్రత్యక్ష పోటీ ఇస్తున్నారు.

తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థులు అంతా కాంగ్రెస్ టికెట్లకోసం ప్రయత్నించి భంగపడ్డవారే. వీరు యిప్పుడు ఇండిపెండెంటు మరా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులుగానూ పోటీ చేస్తున్నారు.

కొత్తగూడెం ఎరువుల ఫాక్టరీకి స్వస్తి

ఆంధ్రదేశానికి లైసెన్సుదారుల ద్రోహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ఇంతకుముందు అనుకొన్న విధంగా కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించ బడకపోవచ్చుననీ యీ ఫ్యాక్టరీ నిర్మాణానికి లైసెన్సుపొందిన లైసెన్సుదారులు తగిన విదేశీ సహకారం సంపాయించ లేకపోయిన కారణంగా యిలా జరుగవలసి వస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరుచెప్పారు.

కోట, కాన్పూరు, గోవా, హల్దియా, మాంగుబాపులలో విదేశీ సహకారంతో ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మించడానికి అనేకమంది ప్రయివేటుదారులకు అనుమతిపత్రాలు యివ్వబడ్డాయని ఆయన చెప్పారు.

దక్షిణ ప్రణాళికాంతానికి మొత్తం 20 లక్షల 40 వేల టన్నుల నత్రజని యెరువులు ఉత్పత్తి చేయాలని అంచనా అనీ, అయితే అప్పటికి 10 లక్షల 60 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తికాగలదనితాలాగా అధికారుల వేదిక. అంచనాల ద్వారా తెలుస్తున్నదని ఆయన అన్నారు.

మొత్తం 20 లక్షల 40 టన్నుల నత్రజని ఉత్పత్తి ప్రయివేటుపబ్లిక్‌రంగాలతో, సమానంగా, ఉత్పత్తిచేస్తాయని ఆయన అన్నారు. అన్ని ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభిస్తే, ఐదవ పంచవర్ష ప్రణాళిక, మొదటి సంవత్సరాంతానికి యీ 20 లక్షల 40 వేల టన్నుల నత్రజని ఉత్పత్తికాగలదని ఆయనఅన్నారు.

ప్రభుత్వ రంగంలో దుర్గాపూర్, కొచ్చిన్ కొత్త ఫ్యాక్టరీలతోపాటు నాగపూర్ కర్మాగారం విస్తృతం చేయడానికి బరౌనీలో ఒక ఫ్యాక్టరీ నిర్మించడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చిందని, దీనికి ఒక్కొక్కదానికి 60 కోట్ల రూపాయలు అవుతుందని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీలకు ఒక్కొక్కదానికి 22 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం అవుతుందనీ. యిందులో ఇటలీ నుండి సరఫరాదారుల ఋణాలు లభ్యమవుతాయని ఆయన అన్నారు

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మించడమనేది తగినన్ని నిధులు లభ్యం కానలవని పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖకు హామీ యివ్వబడిందని ఆయన అన్నారు.

ప్రయివేటు రంగంలో విదేశీ సహకారంతో ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మించేలకు. కొత్తగా, ప్రవేశించడానికి, 1967 మార్చి 31 లో ముగిసే గడువుకు. పెంచాలని ప్రస్తుతం ప్రభుత్వం అనుకోవడంలేదని ఆయన అన్నారు.

1967-68 కాలంలో, ప్రభుత్వ రంగంలో వున్న గోరఖ్‌పూర్, నాంగూర్ (మొదటిదశ) కోయాలి. ప్రయివేటు రంగంలో వున్న విశాఖపట్నం ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించ వచ్చునని ఆయన అన్నారు.

అధికహోటల్ ధరల ప్రతిఘటనకు ఉద్యోగుల యత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ఇటీవల హోటల్ యజమానులు భోజనం తదితర తినుబండారాల ధరలు అపారంగా పెంచిన దృశ్యం ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించి. ఈ ధోరణిని ప్రతిఘటించేందుకు తీసుకోవలసిన కార్యక్రమాన్ని రూపొందించుకోవటానికి, ఆదికరరల సిబ్బంది కమిటీ అధ్యక్షుడు ఎన్.జి.ఓలు, ఉపాధ్యాయులు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు యీరోజు సమావేశం కాబోతున్నారు.

యన్. జి. ఓ ల అసోసియేషన్ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఈ దిగువ పేర్కొన్న సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

యన్. జి. వో. అసోసియేషన్, రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్, తెలంగాణా ప్రయివేటు ఎయిడెడ్ అధ్యాపకుల యూనియన్, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్, నాల్గవ తరగతి రాష్ట్రోద్యోగుల యూనియన్, యస్.టి.సి ఉద్యోగుల యూనియన్ హైదరాబాద్ యన్.జి.వోల సెంట్రల్ యూనియన్, సివిల్ కాలియేషన్ ఉద్యోగుల యూనియన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర సమన్వయ కమిటీ.

హోటల్ యజమానుల యూనియన్ సూచన

యూనియన్ నుండి సూచన అందేవరకు 1967 ఫిబ్రవరి 5 వ తేదీ స్థాయినిమించి ఎవరు ధరలు పెంచవలదని హోటల్ యజమానుల సంఘం తన సభ్యులకు సూచించింది. 1967 జనవరి 26న హోటల్‌యజమానులు ధరలుపెంచిన సంగతి పత్రికాపాఠకులకు విదితమే.

విజయవాడలో విద్యుత్సరవాహానికి విఘాతం

పత్రికల ప్రచురణకు ఆటంకం

విజయవాడ, ఫిబ్రవరి 7

విజయవాడలో నేటి మధ్యాహ్నం మూడు గంటల 45 నిముషాల నుంచి విద్యుత్సరవాహం ఆగిపోయింది. అందువల్ల 'విశాలాంధ్ర' పత్రిక ప్రచురణ ఆలస్యమైంది. దీనిని పాఠకులు గమనించ ప్రార్థన.

బాక్సింగ్‌లో 'క్లే' కి తిరిగి ప్రథమ స్థానం

హేస్టేనీ బెర్సాస్, ఫిబ్రవరి 7

ఛాలెంజర్‌ను ఓడించి ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌ను కాసియస్ క్లే నిలబెట్టుకొన్నారు.

వీరద్దరిమధ్య నేడిక్కడ జరిగిన అతి భయంకరమయిన పోటీని 37,321 మంది తిలకించారు.

7వరౌండ్‌తర్వాత ఛాలెంజర్ అలసిపోయాడు, చివరి మూడు రౌండ్సులలో ఛాలెంజర్ నిల్చున లేకపోయాడు. పోటీ ముగిసేసరికి ఛాలెంజర్ ముఖం అంతా రక్తమయంగావుంది. ముక్కునుంచి రక్తధారా ప్రవాహంగా కారుతోంది.

బందరు పార్లమెంటుస్థానంలో శివరామకృష్ణను గెలిపించండి

బందరు శాసనసభ నియోజకవర్గం యిండిపెండెంటు అభ్యర్థి శ్రీ సన్నాల వేణుగోపాలరావు విజ్ఞప్తి

మచిలీపట్నం ఫిబ్రవరి 7

బందరు పార్లమెంటు నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీతోపాటు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కృష్ణను గెలిపించవలసిందిగా కోరుతూ బందరు శాసనసభా నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సన్నాల వేణుగోపాలరావు ప్రకటన చేస్తున్నారు.

ఆయన ఓటర్లనుద్దేశించి విజ్ఞప్తిలో శాసనసభ స్థానంలో తనను పార్లమెంటుస్థానంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కృష్ణను ఓడించి గెలిపించవలసినదిగా కోరారు.

విశాలాంధ్ర

నయావలస వాదానికి ఆహ్వానం

రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలను భారతదేశంలో స్థాపించేందుకు అమెరికా కంపెనీలకు ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను ప్రకటించింది. లాభాలను యథేచ్ఛగా స్వదేశానికి తరలించు కోవటానికి ధరల నిర్ణయంలోనూ కొనుగోలులోనూ స్వేచ్ఛ ఇవ్వటానికిఅంగీకరించింది.

ఈ సౌకర్యాలగడువు మార్చి 31 తో ముగుస్తుందంటూ ప్రకటన చేసింది.

కాగా భారత ప్రభుత్వం చేసే ప్రకటనలకు, ముఖ్యంగా విదేశాలకు సంబంధించిన విషయాలలో ఏ మాత్రం విలువ లేని పరిస్థితి ఏర్పడుతున్నది. మార్చి 31 తర్వాత మరో ఆరువారాల వరకు ఈ గడువు పొడిగించాలని అమెరికా కోరుతున్నది అమెరికన్ వర్గాల కోరికఅంటె భారత ప్రభుత్వానికి ఆదేశం

న్యూఢిల్లీనుండి వెలువడుతున్న వార్తల ననుసరించి మార్చి 31 తర్వాత మరో ఆరువారాలపాటు ఈగడువు పొడిగించటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కాగా ఈ విషయంపై అధికార ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ గడువు పొడిగించే విషయంలో ఇప్పటికి ప్రభుత్వం ఎట్టి నిర్ణయం చేయలేదన్నాడు

ప్రభుత్వం అవలంబించే రెండు నాల్కుల వైఖరికి, మోసానికి ఈ ప్రకటన తార్కాణంగా ఉంది.

"ఇప్పటికి" అని హంసపాదు పెట్టడంద్వారా, భవిష్యత్తులో ఈ నిర్ణయం చేసే అవకాశం ఉన్నదని స్పష్టమౌతూనే ఉంది. కాగా అసలు విషయమేమంటే, మార్చి 31 తరువాత ఆరు వారాలవరకు ఈ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం చేసింది. ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వంలోని అమెరికా ఏజెంట్లు అమెరికన్ వ్యాపారస్తులకు రహస్య లేఖలద్వారా తెలియజేశారు కూడా. ఎటు తిరిగి భారతదేశంలో మాత్రం అధికారపూర్వకంగా ఇంకా ప్రకటన చేయలేదు.

ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ ప్రకటన చేయవచ్చునని ఈలోగా ఏవో మాయమాటలతో రోజులు గడపవచ్చునని ప్రభుత్వ వర్గాల అంచనా.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయం లోపాయకారీగా జరిగిపోయిన ఎంతోకాలానికిగాని బహిర్గతంకాలేదు డ్యూటీ వియత్నాంలతో వ్యాపారం చేయరాదనే ఆంక్షలకు ప్రభుత్వ సమ్మతి ఇలాగే ఆలస్యంగా వెల్లడైంది. ఇప్పుడు రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీల విషయంలో ప్రభుత్వం కలిగించే సౌకర్యాలు, అందుకుసంబంధించిన గడువు పొడిగింపు, విషయంలోనూ అదే జరుగుతున్నది.

ఎన్నికల సమయంలో ఈ తాజా లొంగుబాటు చర్యను గోప్యంగా ఉంచాలనేది ప్రభుత్వ తాపత్రయం.

మార్చి 31 తర్వాత ఆరువారాలు పొడిగింపు మాత్రమే జరుగుతుందని నమ్మకమేమిటి? తిరిగి కాంగ్రెసు ప్రభుత్వమే, మెజారిటీ సంపాదించి అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో సౌకర్యాలు అమెరికాకు ఇవ్వటానికి తయారై ఉంది.

విదేశీపెట్టుబడులను దాదాపుగా మనదేశంలోకి ఆహ్వానించే ప్రయత్నం ఒకటి జరుగుతున్నది

గత ఇరవయ్యేండ్లలో మన విదేశీ రుణం రు. 5253 కోట్లకు పెరిగింది. ఇందులో మనం చెల్లించింది 703 కోట్లు మాత్రమే. మిగతా 4550 కోట్లకు గాను విదేశీ మారకం రూపంలో చెల్లించవలసిన మొత్తం 2800 కోట్లు

ఎగుమతులు ఏటేటా పెరుగుతుంటే నేకాని మనకు విదేశీ మారకం లభించదు. మన ఎగుమతులుకంటే దిగుమతులే ప్రతి ఏడు ఎక్కువగా ఉంటున్నాయి ముఖ్యంగా రూపాయి విలువ తగ్గింపు తర్వాత, ఆశించినట్లు ఎగుమతులు పెరగకపోగా దిగుమతులు మాత్రం పెరిగాయి కనుక విదేశీ మారకాన్ని మనం తగినంత సంపాదించి తద్వారా విదేశీ రుణాలను తీర్చగలుగుతామనే నమ్మకం ప్రభుత్వానికి నశిస్తున్నది

దాంతో ప్రభుత్వవర్గాలు మరొక ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వ స్థాయిలో అప్పులుతెస్తే, వాటిని తిరిగి చెల్లించాలి అందుకు మన దగ్గర స్తోమతలేదు కనుక విదేశీ పైవేటు పెట్టుబడిదారులు కోరిన సౌకర్యాలన్నీ ఇచ్చి మన దేశంలోకి వారినే ఆహ్వానిస్తే సరిపోతుందిగదా అని.

పిచ్చికుదిరింది రోకలి తలకు చుట్టమన్నట్లుగా ఉంది ఈ వైఖరి

వెనుకటికి, భారత దేశంలోని రాజులు, నవాబులు, ఈస్టిండియా కంపెనీని ఇలానే ఆహ్వానించారు

తమ దైనందిన ఖర్చులకోసం కంపెనీ నుండి అప్పులు తీసుకోవటం, వాటిని తీర్చలేక, తమ భూభాగంలోఫ్యాక్టరీలు కట్టుకోవాకి అనుమతించడం మొదటిదశ. కొన్ని ప్రాంతాలలోపన్నులు వసూలుచేసుకునే హక్కునుకంపెనీకి వదలటం తరువాతదశ. తమ ఆంతరంగిక కలహాలలో విదేశీసైనికసహాయం తీసుకుని ఆఖర్చులు భరించేందుకు, తమ భూభాగంలో కొంత భాగాన్ని కంపెనీకి ధారాదత్తం చేయటం ఆ తర్వాత చర్య. ఈ విధంగా, తమ వ్యవహారాలను తాము నిర్వహించుకోలేని అశక్తత ఫలితంగా నాటి స్వదేశ సంస్థానాధిపతులు నవాబులు, చేజేతులా దేశాన్ని విదేశీపాలకులకు తాకట్టు బెట్టారు

తిరిగినేడు కాంగ్రెసు ప్రభుత్వం అదే ప్రమాదకరమైన బాటలో నడుస్తున్నది.

విదేశీప్రయివేటు పెట్టుబడులను వారడిగినసౌకర్యాలన్నీ ఇచ్చిదేశంలోకి ఆహ్వానిస్తున్నది. నయావలస వాదానికి బాహాటంగా ద్వారాలు తెరుస్తున్నది.

ఈ ఎన్నికలైన తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చినట్లయితే ఈ పరిణామాన్ని మరింత తీవ్రం చేయటానికి పథకాలు వేసుకొని సిద్ధంగా కూర్చున్నది.

కనుకనే జనరల్ ఎన్నికల ఫలితంపై మొత్తం దేశ భవిష్యత్తు, స్వాతంత్ర్య సార్వభౌమత్వాలుసైతం ఆధారపడివున్నాయి

కాంగ్రెసుపార్టీకి తిరిగి అధికారాన్ని కట్టబెట్టడం అంటే, అమెరికా నయావలస వాదాన్ని ఆహ్వానించే ప్రభుత్వాన్ని తిరిగి గద్దెనెక్కించుమేననే వాస్తవం అనుక్షణమూ వ్యక్తమౌతున్నది

ఈ వాస్తవాన్ని గుర్తించి రానున్న ఎన్నికలలో కాంగ్రెసు గుత్తాధికారాన్ని ఓడించే కర్తవ్యాన్ని ప్రజానీకం చేపట్టవలసి ఉంటుంది

చైనా పిడివాదానికి మార్క్సిస్టుపార్టీ ప్రతిబింబం - 5

చైనా దురాక్రమణకు మద్దతుగా భారతదేశంలో తిరుగుబాటు లేవదీయాలని పిలుపు

నేటి మార్క్సిస్టు నాయకులకు చైనా యిచ్చిన విద్రోహపూరిత ఆత్మహత్యాకర ఆదేశం వివరాలు

"చైనా భారత సరిహద్దు సమస్య దృష్ట్యా నెహ్రూ జాతీకవ్యకుట్రం- మరికొంత పరిశీలన" అన్నవ్యాసంలో చైనా పిడివాదులు "మార్క్సిస్టు లెనినిస్టులకు" కొద్దిసూచనలు యిచ్చారు. ఈ సూచనలనే వారు 1962 అక్టోబరు 27-28 తేదీలలో పెకింగ్ రేడియో ద్వారా ప్రసారం చేశారు. అందులో యిలాఉంది.

"నెహ్రూ అనుసరించుచున్న ఈ అభివృద్ధి నిరోధక జాతీయ దురహంకార విధానం పట్ల మార్క్సిస్టు - లెనినిస్టులు ఎట్టి వైఖరి అవలంబించాలి?" అని ప్రశ్నించి 30 సంవత్సరాలకు పూర్వం చైనా చరిత్రలో జరిగిన ఒక ఉదంతాన్ని జ్ఞాపకం చేశారు.

"అభివృద్ధి నిరోధక కొమింటాంగ్ ముఠా దేశంలో సోవియట్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టి సోవియట్ ప్రభుత్వోద్యోగులను అరెస్టుచేసి, హతమార్చి సోవియట్ సరిహద్దుల్ని అతిక్రమించి నప్పుడు సోవియట్ ఆత్మరక్షణకు దిగవలసి వచ్చింది. కొమింటాంగ్ సైనిక దుశ్చర్యను ఓడించారు...సోవియట్ యూనియన్ చేసిన పని పూర్తిగా సరియైనది...30 సంవత్సరాల క్రిందట ఉన్న చైనా - సోవియట్ సంబంధాలకు ఈనాడు న్న చైనా - ఇండియా సంబంధాలకు కొన్ని పోలికలున్నాయి ...చైనా కమ్యూనిస్టుపార్టీ చేసిందేమిటి? కొమింటాంగ్ ముఠా దన్నును ఖండించుకూ వారొక ప్రకటన చేశారు. అందులో సోవియట్ యూనియన్‌పై జరిగే యుద్ధానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయవలసిందని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపు నందుకొని అనేకమంది కమ్యూనిస్టులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, అమ్మవయస్కాయిలు సాహసోపేతంగా తమ జీవితాలను సమర్పించారు...30 సంవత్సరాలక్రిందట చైనాలో కమ్యూనిస్టులు, అభ్యుదయ కాముకులు ఉన్న పరిస్థితుల్లో యించుమించు భారతదేశ కమ్యూనిస్టులు, అభ్యుదయ కాముకులు యీరోజున ఉన్నారు... కాని భారతదేశంలో ఉన్న మార్క్సిస్టు లెనినిస్టులమని చెప్పుకొనే ఎస్.ఎ. డాంగేవంటి కొందరు నెహ్రూ వెనుకనేఉంటూ ఆయనను అనుసరించుచు భారత ప్రభుత్వాన్ని బలపరచడం ఆశ్చర్యంగా ఉంది ..... నెహ్రూ ప్రభుత్వం అనుసరించుకున్న అభివృద్ధి నిరోధక విధానంవలన భారత కమ్యూనిస్టుపార్టీ, అభివృద్ధికర శక్తులు నిర్బంధ విధానాలకు గురిచేయబడుతున్నారు. నెహ్రూ ప్రభుత్వం చైనా వ్యతిరేక ప్రచారం ఉధృతం చేసినప్పుడల్లా కమ్యూనిస్టుపార్టీపైన. అభివృద్ధికర శక్తులపైన దాడి చేస్తున్నారు. కాని అధిక సంఖ్యాక భారతకమ్యూనిస్టులు, అభివృద్ధికరశక్తులు రాజకీయ చైతన్యంగల అసంఖ్యాక రాజకీయ కార్యకర్తలు, రైతులు, యోధులు యజమానులైన ప్రజలు, భారత పాలక వర్గాలుచేసే అభివృద్ధి నిరోధక ప్రచారానికి లోనుకావడంలేదు. వారివాదులకు తల ఒగ్గడంలేదు. భారత ప్రజానీకాల దృష్ట్యా అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో నిజంకోసం న్యాయంకోసం, చైనా భారత మిత్రత్వంకోసం స్థిరంగా నిలబడి మొక్కవోని పోరాటాలు సాగించారు."

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ఇంకా మూడు రోజులలో సమావేశం కానుండగా పెకింగ్ రేడియో ద్వారా ఈ సలహాను చైనావారు ప్రసారం చేశారు. అప్పటికి భారతదేశంలో ఉన్న పరిస్థితులు ఏమిటి?

విపత్కర పరిస్థితులు

1962 అక్టోబరు 20 వ తేదీన చైనా సైన్యాలు మాక్‌మాహన్ రేఖను దాటాయి. అంతకు ముందు సెప్టెంబరు 8 వ తేదీన మాక్‌మాహన్ రేఖపైన దాడి ప్రారంభించాయి. ఢిల్లా కనుమను అతిక్రమించి భారత భూభాగంలోకి ప్రవేశించాయి. భారతీయ కేంద్రాలను వశపరచుకున్నాయి. అక్టోబరు 23 న తాజాంగ్, నవంబరు 17 న సీలా, నవంబరు 18 న దోమిడిలా చైనా వశమైనాయి. దోమ్‌డిలా మాక్‌మాహన్ రేఖకు 70 కిలోమీటర్ల దక్షిణాన ఉన్నది. హిమాలయ పర్వత ప్రాంతాలు దిగి నేఫా పైవానప్రాంతంలో ప్రవేశించి అస్సాం సరిహద్దులవరకు చైనా సేనలు చేరుకున్నాయి.

చైనా జరిపిన ఈ దాడితో భారతదేశ పరిస్థితి అల్లకల్లోలమైంది. ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటించింది. తీవ్ర కమ్యూనిస్టు వ్యతిరేక ప్రబలింది. మతవాద, మితవాద పార్టీలు కమ్యూనిస్టు పార్టీపై ప్రజలను ఎగతోలుతున్నారు. కమ్యూనిస్టుల దేశభక్తి శంకింపబడుతూంది. చైనా సైన్యాలు ముందుకు తోసుకొనివస్తే ఇక్కడవిద్రోహవర్గాలుప్రారంభించి తిరుగుబాటుచేసి అధికారం హస్తగతం చేసుకోవానికి కమ్యూనిస్టులు సన్నాహాలు చేస్తున్నారు అని పెద్దమెత్తున భారత అభివృద్ధి నిరోధక వర్గాలవారు నినాదం స్వీకరించిన రోజులవి.

సరిగ్గా ఆ నినాదానికి తోడ్పడే విధంగా చైనావారు అక్టోబరు 27 తమ ఆదేశం ఇచ్చిన విషయం గమనార్హం.

30 ఏళ్ళక్రితం చైనా సోవియట్‌ల మధ్య సైనిక సంఘర్షణను, 1962 నవంబరు భారత - చైనా సైనిక సంఘర్షణతో పోల్చడం. ఆ సమయంలో చైనా కమ్యూనిస్టులున్న పరిస్థితుల్లోనే భారత కమ్యూనిస్టు లున్నారని చెప్పడంలో చైనా నాయకుల అంతర్యం యిదే. ఈ అంతర్యాన్ని వారు గర్వితంగా కాక విడమర్చి కరతలామలకం చేశారు కూడా.

నెహ్రూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ప్రజా వెల్లువపడుతున్నట్లు చైనాఅంచనా

1962 నవంబరులో మాక్‌మోహన్ రేఖనిని బలమైన చైనా సైన్యాలపోను కొనివచ్చే ముందు చైనా నాయకుల అంచనాలు ఏమిటి? నెహ్రూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతదేశంలో కార్మికులు, కర్షకులు, యోధులు తీవ్ర ఆసంతృప్తితో ప్రచండమైన పోరాటాలు నడుపుతున్నారని అందుచేత తాముసరిహద్దులలో అటునుండి నడుక్కొనివస్తుంటే భారత కమ్యూనిస్టులు, విప్లవవాదులు ఇటునుండి నడుక్కొనివస్తూ పోలియుండి పోరాటాలు, తిరుగుబాట్లు లేవదీసి నెహ్రూ ప్రభుత్వాన్ని అవతత్తరలో పెట్టాలని చైనా ప్రభుత్వ ఇంగుమూలంగా కోరింది.

ప్రమాదకరమైన అంచనా విద్రోహ పూరిత ఆదేశం

భారతదేశ పరిస్థితి గురించి చైనా పిడివాదులు ఎంత ప్రమాదకరమైన అంచనాలు చేశారో ఎంత విద్రోహ పూరిత ఆదేశాలను "భారతదేశంలోని నిజమైన మార్క్సిస్టు - లెనినిస్టులు"కు యిచ్చారో చెప్పడానికి యింతకంటే సాక్ష్యం వేరేమి అక్కరలేదు.

చైనా సైన్యాలు అస్సాం సరిహద్దుల వరకు తోసుకొని వస్తూంటే భారత దేశంలో "అమెరికా సామ్రాజ్యవాద ఏజంటుగా "చైనా" పిడివాదులు అంచనా వేసిన నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు సైనిక నాయకులు చేతులు కలిపే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం నుండి కృష్ణమేనన్ రాజీనామా యివ్వవలసి వచ్చింది. కృష్ణమేనన్ రాజీనామా ఇచ్చినందుకు న్యూయార్క్ టైమ్సు సంతోషానికి మేరలేదు. నెహ్రూను కూడా లాగివేయడానికి తెర వెనుక పెద్ద కుట్ర జరిగింది. చైనా దగాలోపడి నెహ్రూ, కృష్ణమేనన్‌లు దేశ ప్రయోజనాలను బలిపెట్టారనీ అందుచేత వారు వైదొలగాలని మితవాద అభివృద్ధి నిరోధక వర్గాలు పెద్దపెట్టున విజృంభించాయి.

అందుచేత చైనా దాడి, భారత దేశంలో ఆ నాడు నెహ్రూ ప్రభుత్వాన్ని మితవాద అభివృద్ధి నిరోధకులు, ఆంగ్లోఅమెరికన్ సామ్రాజ్యవాదుల ఆనుకూలురు పడగొట్టాలని నినాదం యివ్వడానికి, అట్టి ప్రయత్నాలు చేయడానికి దారి తీసింది. అంతేకాని చైనా పిడివాదులు అందరూ వేసినట్టు నెహ్రూను వ్యతిరేకంగా ప్రజా వెల్లువలేదు.

చైనా అంచనా వేసినట్టు ఆనాటి భారతదేశ పరిస్థితికి 1927 చైనా పరిస్థితికి ఎటి పోలికలేదు. సంబంధమూ లేదు. భారతదేశంలో ఉన్ననెహ్రూ ప్రభుత్వంలో కొన్ని ఒగిసలాటలున్నప్పటికీ శాంతి, అలీన విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వం మౌలికంగా జాతీయ విధానాలను అమలు జరుపుతున్న ప్రభుత్వం అదేభారత కమ్యూనిస్టుపార్టీఅంచనా అమెరికా సామ్రాజ్యవాదులతో చేదిపోయిన ప్రభుత్వమని చైనా నాయకుల అంచనా. ఈ విషయాన్ని 1960 మాస్కో ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సభలోను, అంతకు ముందు 1956లో చైనాకు చెందిన భారత ప్రతినిధివర్గ సంభాషణల్లోను చైనా నాయకులకు బహిరంగంగా తెలుపబడింది.

అటునుండి మేము ఇటునుండి మీరు

కాని చైనా నాయకులు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల అభిప్రాయానికు విరుద్ధంగా, శాంతి అలీన విధానాలను అనుసరిస్తున్న భారత దేశంపై సరిహద్దు సమస్యల్లో సైనిక చర్యకు దిగారు. మేము సైనిక చర్య ప్రారంభించాం గనుక ఇటునుండి మీరు దాడి మొదలుపెట్టవలసింది అని దురోధ చేశారు. అందుకనిద్దాంతరీత్యా 30ఏళ్లనాటి చైనా అనుసరణకు విరుద్ధంగా భారత కమ్యూనిస్టుల "దేశభక్తి" యుతబాధ్యత ఆనాటి చైనా కమ్యూనిస్టులవలె తిరుగబడి నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయడంగా ఉపదేశించారు.

జాతీయసమితి తీర్మానం

తదుపరి నవంబరు 1 వ తేదీన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చైనా చేసిన ఈ విద్రోహకర ఆత్మహత్యాకర ఆదేశానికి చెంపపెట్టుగా కార్మికవర్గ కర్తవ్యం కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యం దేశాన్ని రక్షించుకోవడమేనని తీర్మానించింది. చైనా దురాక్రమణను నిర్ద్వంద్వంగా ఖండించింది.

నేటి మార్క్సిస్టు నాయకులు "భారత - చైనా సరిహద్దు సంఘర్షణ దృష్ట్యా నెహ్రూ జాతీయక విధానంపై మరికొంత" అన్న "పీపుల్స్‌డెలీ వ్యాసాన్నికానీ, పెకింగ్ రేడియో ప్రసారాన్నికానీ ఖండించలేదు. భారతదేశంలో కమ్యూనిస్టులు 1927 లో చైనా కమ్యూనిస్టులవలె తమ కర్తవ్యం నెరవేర్చాలన్న ఉపదేశాన్ని నిరసించలేదు. చైనా పిలుపు ఎంత విద్రోహకరమో, భారతదేశంలోని ఆనాటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంత ఆత్మహత్యా సదృశ్యమో భారత ప్రజలకు వివరించలేదు.

చైనా పీపుల్స్ డెలీ వ్యాసం, పెకింగ్ రేడియో పిలుపు విన్నది, వినగల్గింది ఒక కమ్యూనిస్టులేకాదు. భారత ప్రజలందరూ రేడియోలో విన్నారు, వార్తాపత్రికలలో చదివారు. భారత ప్రభుత్వంహామీ గనుక నిలబడ పోలేదు. భారత కమ్యూనిస్టులను పైటపంచడం ప్రమాదకరమని వారు పంచడంగాక దళంవలె చైనాసైన్యాలకు తోడ్పడతారని అప్పటికే దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ఉత్తేజిస్తున్నాయి. కృష్ణమేనన్, నెహ్రూలను ప్రవ్వన్న కమ్యూనిస్టులని, అందుచేతనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటూంటే కమ్యూనిస్టులను అరెస్టు చేయడంలేదని దాడి చేశాయి.

పెకింగ్ రేడియో ప్రసారం చేసిన మూడు నాలుగు రోజులకే భారత ప్రభుత్వం కమ్యూనిస్టులపైన వారు వీరు అనకుండా అరెస్టులు ప్రారంభించింది.

ఈ నాడైనా మార్క్సిస్టులు ఖండిస్తారా?

నాడు కాకపోతే నేడైనా మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు చైనా యిచ్చిన ఈ పిలుపును ఖండించలేదు. పైపెచ్చు ఇదంతా అబద్ధమని, డాంగే సృష్టి అనీ, "మాకు మార్గదర్శకం రివిజనిజం కాదు.పిడివాదముకాదు" అన్నగ్రంథంలో డాంగేచేసిన'అభాండాన్ని'మార్క్సిస్టులపై నందా ప్రయోగించాడనీ, డాంగే తప్పులు పేజ్లయిచ్చి నందాచే తమ్మ అరెస్టు చేయించారనీ నాటినుండి నేటివరకు అవ ప్రచారం చేస్తున్నారు.

అందుచే నేటి మార్క్సిస్టు నాయకులనూటిగా ప్రజలకు చెప్పవలసిన సమాధానాలు ఇవి:

"నెహ్రూ తాత్త్వికవృత్తాంతం గురించి మరికొంత" అన్న గ్రంథంలో 30 సంవత్సరాల క్రితం చైనా కమ్యూనిస్టులు నెరవేర్చిన కర్తవ్యాన్నేభారత కమ్యూనిస్టులు నెరవేర్చాలన్న పిలుపును చైనా కమ్యూనిస్టులు యిచ్చిన మాట యథార్థమా? కాదా?

ఆ నాడు పెకింగ్ రేడియో పదేపదే ఈ పిలుపును ప్రసారంచేసిన విషయం నిజమా? కాదా?

ఆ నాడు మీరు చైనా యిచ్చిన పిలుపును ఖండించకపోవడానికి కారణం ఏమిటి?

ఈ నాడు మీ ఎన్నికల ప్రణాళికలో చైనా దురాక్రమణను ఖండించే ఒక్కమాట గాని, దేశరక్షణ కర్తవ్యం గుర్తించి మీ అభిప్రాయం కాని లేకపోవడం యాదృచ్ఛికమా?

5-2-67వ తేదీన జనశక్తి పత్రిక ద్వారా దేశరక్షణ పట్ల మీ నిజఉద్దేశాలను వెల్లడించారు. కనుక 1962లో నెహ్రూ ప్రభుత్వంపై వెనుక నుండి తిరుగుబాటు చేయమన్న చైనా పిడివాదుల పిలుపుపట్ల కూడా మీ దృక్పథం అదే అని అనుకోవాలి గదా?

సమాప్తం

1172 అమెరికన్ విమానాలు ధ్వంసం

వాషింగ్టన్, ఫిబ్రవరి 7

వియత్నాం యుద్ధంలో అమెరికా మొత్తం 1172 యుద్ధ విమానాలు కోల్పోయిందని అమెరికా రక్షణ శాఖ నిన్నయక్కడ వెల్లడించింది ఇది పాక్షిక సమాచారంమాత్రమే ఈ యుద్ధంలో కూలిపోయిన మొత్తం విమానాల సంఖ్యను అమెరికా ఇంకా బయట పెట్టలేదు

వీటిలో 622 యుద్ధ విమానాలు ఉత్తర, దక్షిణ వియత్నాంలపై బాంబు దాడులు కొనసాగిస్తుండగా కూల్చివేయబడినట్లు చెప్పింది.

మిగతా 550 యుద్ధ విమానాలు ఇతర పరిస్థితులలో ప్రమాదాలలోనూ, నేలమీద ఉండగా గెరిల్లాలు దాడులు జరిపి విధ్వంసం చేసిన సందర్భంలో నష్టపోయినట్లు పేర్కొన్నది.

ఇదివరలో వియత్నాం పోరాటంలో చాలా ఎక్కువ సంఖ్యలో విమానాలు నష్టపోయినట్లు అమెరికా లుకాయిస్తూ వచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో అమెరికా యుద్ధ విమానాలు నష్టపోయినట్లు అంగీకరించటం ఇదే ప్రథమం.

ఈ నష్టపోయిన విమానాల్లో సగటున ఒక్కొక్కదాని ఖరీదు 20 లక్షల డాలర్లు వుంటుందని అమెరికా రక్షణశాఖ అంటన. అంటే ఈ విమానాల నష్టం మూలంగా అమెరికాకు 234 కోట్ల 40 లక్షల డాలర్ల నష్టం వచ్చింది.

ఈ పోరాటంలో 'కంబాట్' తరహా యుద్ధ విమానాలు ఎన్ని నష్టపోయాయో చెప్పడానికి మాత్రం అమెరికా రక్షణశాఖ నిరాకరించింది. అంతేగాక ఎన్ని హెలీకాప్టర్లు ధ్వంసమయ్యాయో చెప్పడానికికూడా ఈశాఖ నిరాకరించింది. అయినప్పటికి 630 నుండి 650 వరకు ఈయుద్ధంలో హెలీకాప్టర్లధ్వంసమైనట్లు భావించవలసుంటున్నది.

కమ్యూనిస్టులకు సమాచారం ఇవ్వకుండా వుండాలనే తలంపుతోనే 'కంబాట్' యుద్ధ విమానాల నష్టాలను వెల్లడించకుండా పుచ్చినట్లు ఈ శాఖ అధికార్లు చెప్పారు.

గెరిల్లాలు అమెరికా విమాన స్థావరాలపై మోర్టార్లతో దాడులు జరిపి నష్టపరచిన విమానాల సంఖ్యను నైతం ఈ శాఖ బయట పెట్టలేదు.

అమెరికాచే అమాయకుల మారణహోమం

సైగాన్, ఫిబ్రవరి 6

ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య వున్న నిర్వివాద మండలానికి అనుకుని దక్షిణంగా వున్న ప్రాంతంలోని అడవులను రసాయనిక పదార్థాలను ప్రయోగించి అమెరికన్‌లు మాడ్చి వేస్తున్నారు. ఆత్మరక్షణ నర్యగా తాము యీ కార్యక్రమాన్ని ఒక పథకం ప్రకారం అమలు జరుపుతున్నట్లు అమెరికన్ సైనిక ప్రతినిధి ఒకరు నేడొక్కడ చెప్పారు.

సోవియట్ అధికారులు కాగితపు పులులని నవచైనా వార్తాసంస్థ

హాంకాంగ్, ఫిబ్రవరి 7

లక్షమంది ప్రదర్శకులను భయపడి, రాయబార కార్యాలయంముఖద్వారంమూసివేసికొని లోపల రక్షణ పొందడంద్వారా, కాగితపు పులులన్న వారి నిజస్వరూపాన్ని సోవియట్ రాయబార కార్యాలయ అధికారులు బయట పెట్టుకున్నారంటూ, నవచైనా వార్తాసంస్థ అవహేళన చేసింది.

నవచైనా వార్తాసంస్థ ప్రకటనను ఇక్కడ ఉటంకించారు.

జనవరి 25 న మాస్కోలో, 69 మంది చైనా విద్యార్థులను పోలీసులు, సైనికులు కొట్టారన్న ఆరోపణను ప్రస్తావిస్తూ "రక్తం చిందించి బదులుకు బదులు తీర్చుకోవాలి" అంటూ, చైనా ప్రదర్శకులు కేకలువేశారు.

'కార్మికవర్గమంటే ఎందుకింత భయం?'

చైనా దౌత్యోద్యోగులకు సోవియట్ కార్మికుని ప్రశ్న

మాస్కో, ఫిబ్రవరి 7

పెకింగ్‌లోని సోవియట్ దౌత్యోద్యోగులపైన, వారి కుటుంబాలపైన చైనా రెడ్‌గార్డులు సాగిస్తున్న దౌర్జన్యకాండకు నిరసన తెలుపుతూ మాస్కోలోని కార్మికవర్గం తరపున ఒక అధిక్షేపణ పత్రాన్ని సమర్పించడానికి 3 వందల మంది కార్మికులు చైనా రాయబార కార్యాలయానికి వెళ్ళగా, చైనా దౌత్య ఉద్యోగులు గబగబా తలుపులు మూసుకొని, లోపల గడియపెట్టుకొన్నారు.

కార్మిక వర్గాన్ని చూస్తే మీకెందు కింత భయం? అని ఒక కార్మికుడు చైనా ఉద్యోగులను ప్రశ్నించాడు. సోవియట్ కార్మికవర్గ నిరసన పత్రాన్ని స్వీకరించండి అని కార్మికులు చైనా ఉద్యోగులను కోరారు.

పెకింగ్‌లోని రెడ్‌గార్డులవలె, ఈ కార్మికులు పిచ్చిచేష్టలకు పాల్పడలేదు, శాంతియుతంగా అసమ్మతిని తెలిపి తిరిగిపోయారు.

మావో ముఠా ప్రారంభించిన సోవియట్ వ్యతిరేక ఉన్మాదానికి స్వస్తి చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

చైనా దౌత్యఉద్యోగులు పాశ్చాత్యవిలేకరులకు బోనుచేసి త్వరగారండి వచ్చి చూడండి అంటూ ఆహ్వానించారు. వందలాది కార్మికులు తమపైదాడి చేయబోతున్నట్లు వారు హెచ్చరించారు.

పోలెండ్ అధిక్షేపణ

వార్సా, ఫిబ్రవరి 6

పెకింగ్‌లో పోలెండ్ రాయబారి కారుపై రెడ్‌గార్డులు దాడి చేయడం పట్ల తీవ్ర అధిక్షేపణను పోలిష్ ప్రభుత్వం చైనాకు తెలిపింది.

పోలిష్ ప్రభుత్వం చైనాకు అధిక్షేపణ పత్రం పంపడం ఇదే మొదటిసారి.

200 మంది అసమ్మతి ప్రదర్శన

వార్సాలోని చైనా రాయబారి కార్యాలయం ముందు 200 మంది అసమ్మతి ప్రదర్శన జరిపారు. వార్సాలో చైనారాయబార కార్యాలయం ముందు అసమ్మతి ప్రదర్శన జరపడం ఇదే మొదటిసారి.

ఉ॥ వియత్నాంపై బేపరతుగా బాంబు దాడులు ఆపాలి

భారత, ఆఫ్ఘన్ దళాల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

వియత్నాంలో శత్రు వర్యాణ అంతం చేయడానికి, ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడులు బేషరతుగా ఆపడం, అత్యవసరమైన చర్య అని భారత, ఆఫ్ఘన్ దేశాల సంయుక్త ప్రకటనయిస్తూ తెలియచేశాయి.

ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్‌షా, భారత పర్యటన మరో రెండు సంవత్సరాలు, నేటి రాత్రి అనుకున్నదేశాల ఒక సంయుక్తప్రకటనయిస్తూ యీవిధంగా తెలిపాయి.

పత్రికల ఉద్యోగుల సమ్మె వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఈ నెల 11న జరుగవలసిన దేశవ్యాపిత వార్తాపత్రికల ఉద్యోగుల సమ్మెను అఖిల భారత వార్తా పత్రికల ఉద్యోగుల సమాఖ్య వాయిదా వేసింది.

ఈ సమాఖ్య నేడొక ప్రకటన యిస్తూ యీ విషయం తెలిపింది.

పాత్రికేయులు, యితర సిబ్బంది నిర్దేశకులను సత్వరమే పూర్తి చేయవలసిందిగా పాత్రికేయులు, పత్రికలలో పనిచేసే యితర సిబ్బంది వేతనాలబోర్డుకు కార్మిక మంత్రిత్వశాఖ, యిదివరకే సలహా యిచ్చినప్పట్నుంచీ, ఈ సమ్మె వాయిదా వేయాలని తున్నదని, ఈ సమాఖ్య తెలిపింది.

బ్యాలెట్ పెట్టెలు భద్రపరచే గదులకు అభ్యర్థుల సీళ్ళు

ఎన్నికల కమిషన్ అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఎన్నికల్లో ఓటింగ్ ముగిసిన పిదప ఓట్లు లెక్కించేవరకూ ఈ మధ్య కాలంలో ఓట్ల పెట్టెలు భద్రపరచిన గదులకు ప్రభుత్వ సీళ్ళకాకుండా అయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు సైతం సీళ్ళు వేసుకొనడానికి ఎన్నికల కమిషన్ అనుమతించింది.

దేశంలో అత్యధిక సంఖ్యాక నియోజకవర్గాల్లో పోలింగ్ ఈ నెల 15, 20 తేదీల మధ్యనే ముగిసి, ఓట్లలెక్కింపు ఈ నెల 21 వ తేదీన ప్రారంభమౌతుంది.

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల నిర్వాహకులకు ఎన్నికల కమిషన్ ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేస్తూ బ్యాల

ఉక్కుఫ్యాక్టరీసమస్యపై చెప్పటానికి ముఖంచెల్లక సంజీవరెడ్డి దాటివేత

మాట్లాడాలంటే గంటకు పైగా కావాలంటూ కప్పదాటు

విజయవాడ, ఫిబ్రవరి 6

నేటి సాయంత్రం యిక్కడ టైమ్‌మిల్స్ హాలులో జరిగిన ఎన్నికల ప్రచారసభలో కేంద్ర విమానయానమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంపై మాట్లాడాలంటే కనీసం గంటకు పైగా వ్యవధి కావలసివస్తుంది. గనుక దానిప్పుడు ఆ సమస్యపై ప్రసంగించ లేనని దాటవేత ప్రసంగాన్ని చేశారు.

కాంగ్రెసులోని గ్రూపుతగాదాలు అత్యంత తీవ్రతకు చేరుకున్నాయని, క్రమశిక్షణను తిక్కరించినవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలనే పెద్దలే ప్రక్క నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసేస్థితి ఏర్పడిందని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడితే తిరిగి సస్తీపట్టు పట్టుకొనే అవకాశం వస్తుందని, అధికారం లోకి రాకపోతే ఆ అవకాశాన్ని జారవిడుచు కొన్నవారమవుతామని తెలిపారు.

'నేను చేసిన మంచిపనులు ప్రజలు మరిచారు'

తాను చేసిన మంచిపనులు ప్రజలు మరచి పోయారనీ, ఇటువంటివారు తన నిర్గమాన్ని పడగొట్టడం పవిత్రం కాదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

చిట్టి, రాజుల గైరుహాజరు

పట్టణంలో ప్రత్యేకంగా శ్రీ సంజీవ రెడ్డి రాకను పురస్కరించుకొని ఏర్పరచిన సభకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మువవిళ్ళ చిట్టి రాలేదు.

పొగమంచువల్ల విమాన ప్రయాణాలకు అవరోధం

కలకత్తాలో

కలకత్తా, ఫిబ్రవరి 6

కలకత్తా నుండి ఉదయం బయలుదేరవలసిన 10 విమానసర్వీసులు దట్టమైన పొగమంచు కారణంగా 3 గంటలకు పైగా ఆలస్యంగా బయలుదేరాయి.

నాగపూర్‌నుంచి కలకత్తా వచ్చిన విమాన సర్వీసును కలకత్తాకు 100 మైళ్ళదూరంలోని వతాలియాకు మళ్ళించారు. డంబం విమానాశ్రయం దట్టమైన పొగమంచు నిండివున్న కారణంగా ఈ మార్పు జరిగింది. 9 గంటల తరువాత ఆ విమానం తిరిగి విమానాశ్రయంలో దిగింది.

పొగమంచు కొద్దిగా తగ్గిన అనంతరం ఉదయం 9గంటలకు కారవెల్లి సర్వీసుఇక్కడి నుండి ధిల్లీకి బయలుదేరింది.

గ్రామీణ ప్రాంతాలకు యిచ్చే రుణాల విషయమై నియమించబడిన అఖిలభారత గ్రామీణ రుణాల సమీక్ష కమిటీ అక్టోబరు నెలలో తన నివేదికను సమర్పిస్తుంది. ఈ విషయాన్ని నేను కలకత్తాలో ఈ కమిటీ అధ్యక్షులు చెప్పారు.

శ్రీకండెం వెంకటేశ్వర్లు మృతి

గుంటూరు, ఫిబ్రవరి 6

గుంటూరు వి.జ.టి లేబర్ యూనియన్ కార్యదర్శి, సంకీర్తన్య నగర్ కమ్యూనిస్టు శాఖకార్యదర్శి శ్రీ కండెం వెంకటేశ్వర్లు క్షయ వ్యాధితో బాధపడుతూ జనవరి 27 న ఉదయం మరణించారు. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య, శ్రీ కె. మల్లయ్య లింగం, కార్మిక సంఘ కార్యకర్తలు, పొగాకు కార్మిక స్త్రీలు, శ్రీ కండెం వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని దర్శించి తమ జోహార్లర్పించారు. అంత్యక్రియలలో పాల్గొన్నారు.

సహాయానికి విజ్ఞప్తి

శ్రీ వెంకటేశ్వర్లుకు భార్య, ఆడుగుచు పిల్లలు వున్నారు. ఆయనకుగల పిల్లలు చదువు కుంటున్నారు. భార్య పైతం క్షయ వ్యాధితో బాధ పడుచున్నది.

శ్రీ కండెం వెంకటేశ్వర్లు కుటుంబమును ఆదుకొనుటకు కార్మిక సంఘ కార్యకర్తలు, కార్మికులు విరాళాలు నందించమని విజ్ఞప్తి చేస్తున్నారు. (వి. వి.)

భారత్‌కు సోవియట్ గోధుమలు

మార్చి చివరికి దిగుమతి పూర్తికాగ.దని సోవియట్ అధికారి ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 6

ఓడ జనవరి 21 నే భారత్‌కు పయనమైంది. 19,000 టన్నులతో రెండవ ఓడ జనవరి 23 న భారత్‌కు ప్రయాణమైంది.

భారతదేశంలో గోధుమల నిమవల చెయ్యడానికి యింకా తక్కువ కాలమే వస్తేదనీ, కాని భారతదేశపుల్లో ఓడలోని ఆహారధాన్యాలను త్వరగా దిగుమతిచేసే సాధనాలు లేవనీ ఆయన చెప్పారు.

గోధుమల ఎగుమతి, దిగుమతి అన్నవిషయం కూడా సోవియట్‌యూనియన్ పూర్తిగా చెల్లించవలసినట్లు ఆయన తెలియజేశారు.

భారత్‌కు సోవియట్ గోధుమలు

మార్చి చివరికి దిగుమతి పూర్తికాగ.దని సోవియట్ అధికారి ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 6

భారత్‌కు సోవియట్ యూనియన్ ఇచ్చిన రెండు లక్షల టన్నుల గోధుమల నిమాళం మార్చి చివరికోటా మార్చి నెలాఖరికి భారతదేశ రేవులకు చేరుకుంటాయి.

త్వరితంగా పై నిమాళాన్ని భారత్‌కు రవాణా చేయవలసిందిగా సోవియట్ ప్రభుత్వం ఆదేశం యిచ్చినట్లు ఎక్స్‌ట్రాన్ కబ్ అధ్యక్షులు లియోనిడ్ మత్వీచేవ్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

16,000 టన్నుల గోధుమలతో మొదటి

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి పుట్టినిల్లయిన

అక్టోబరు విప్లవం 50వ వార్షికోత్సవ సన్నాహాలపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ తీర్మానం

అక్టోబరు విప్లవానంతరం గడచిన 50 సంవత్సరాలలోనూ ప్రపంచ రాజకీయాలలో పెద్ద మార్పులు వచ్చాయి. ఆ విప్లవం ప్రవేశపెట్టిన తొలి శాసనంలో, అదే శాంతి శాసనం, అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు విధానాన్ని పెట్టాన్ని విధానాన్ని పూర్తిగా తోసి పుచ్చింది. అక్టోబరు విప్లవం తరువాతనే ప్రపంచ రాజకీయాలలో రెండు పరస్పర వ్యతిరేకమైన విధానాలు ఉనికిలోకి వచ్చాయి అందులో ఒకటి: అన్నిదేశాల ప్రజల శాంతి, స్వాతంత్ర్యము ఉండాలనేది. సోషలిజంలో అది మూర్తీభవించింది. రెండవది: యుద్ధాలను తెచ్చిపెట్టడం. ఇతర దేశాలను దాసిసత్వంలో పుంచడం-సామ్రాజ్యవాదులు అనుసరించే మార్గం ఇదే.

వివిధ దేశాల మధ్య, ప్రజలమధ్య సంబంధాలు ఏ విధంగా వుండాలో ఆ సూత్రాలను సోవియట్ ప్రభుత్వం ప్రకటించి అమలు జరుపుతోంది. సమానత్వం, సర్వం సహాపి కారం కలిగివుండటం, ఇతరుల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండా వుండటం అనేవే ఆ సూత్రాలు. లెనిన్ ఆదేశంలో శాంతి ప్రకటన జరిగిన నాటి నుండీ కూడ సోవియట్ యూనియన్ ప్రజలు అత్యంత ప్రియమైన కోరికలను నెరవేర్చే విధేయాంగ విధానాన్నే అనుసరించుతోంది.

అది సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని నిర్మించడానికి అనుకూల పరిస్థితులను కల్పించే విధానం. సోషలిస్టు దేశాలమధ్య బంధుత్వను, సంఘీభావాన్ని పటిష్టం చేసే విధానం. జాతీయ స్వాతంత్ర్యంకోసం, సాంఘిక విముక్తికోసం పోరాడే విముక్త దేశాల ప్రజలకు అన్నివిధాల సహాయంచేసే విధానం. అభివృద్ధి చెందుతున్న తరుణ దేశాలతో సహకరించుకూ, విభిన్న సాంఘిక వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవన సూత్రాలను అమలుజరిపే విధానం. మరో ప్రపంచ యుద్ధ ప్రమాదంనుంచి మానవజాతిని విముక్తిచేసే విధానం.

అంతర్జాతీయ రంగంలో తమ దేశపు స్థానం మరింత బలపడుతూన్న పరిస్థితులలో సోవియట్ ప్రజలు అక్టోబరు విప్లవ 50 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ శాంతిని విరుద్ధ దేశాల ప్రజల భద్రతను కాపాడటానికి శాంతి, స్వాతంత్ర్యము, సాంఘిక పురోగమనం కోసం శ్రామిక ప్రజానీకం సాగించే పోరాటానికి సోవియట్ యూనియన్ ముఖ్యమైన సహకారం చేస్తోంది.

ప్రపంచ ప్రగతికి నాయకత్వం

అక్టోబరువిప్లవాన్ని విజయవంతమొనర్చిన ఈ దేశం అర్థశతాబ్దంగా ప్రపంచ ప్రగతికి నాయకత్వం వహిస్తోంది. ఎంతో అభివృద్ధి చెందిన సోషలిస్టు సమాజస్థాయిని అందుకున్న తరువాత సోవియట్ ప్రజలు ప్రపంచమంతటా జరిగే సాంఘిక మార్పులను త్వరితపర్చగల సామర్థ్యాన్ని బాగా సంపాదించుకున్నారు. సోవియట్ యూనియన్‌లో సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని నిర్మించడమనేది ప్రపంచ విప్లవక్రమంలో ఒక ముఖ్యమైన భాగం. ఈనాడు సోషలిజం అన్నిటికంటే ముఖ్యంగా ప్రత్యక్ష ఉదాహరణద్వారా ప్రపంచ పరిణామాలపై తన ప్రభావాన్ని చూపుతోంది. సోవియట్ దేశపు బలం, దానిమీద నమ్మకం ప్రతిచోట అంతర్జాతీయ రంగంలో దాని కార్యకలాపాలు, మిత్రులయినవన్నీకూడ ప్రపంచ సమస్యలను అన్ని దేశాల శ్రామికప్రజలకు అనుగుణంగా పరిష్కరించుకోవటంలో నానాటికి ఎక్కువ ప్రాముఖ్యతను వహిస్తున్నాయి.

మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవానికి ప్రాముఖ్యమైన అర్థాన్నీ, ప్రాధాన్యతనూ ప్రపంచపు చారిత్రక పరిణామాలను అది త్వరిత పర్చింది. మార్క్సిజం లెనినిజం భావాలు, అక్టోబరు విప్లవ భావాలు ప్రపంచమంతటా వ్యాపించాయి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం, పీడించేవారికి వ్యతిరేకంగా పోరాడం సాగించేటట్లు ప్రజలను ఉత్తేజపర్చాయి. అక్టోబరు విప్లవం సాధించిన విజయాలు ప్రపంచమంతటా విప్లవకర మార్పులకు బలమైన పురాలను వేశాయి.

పాత యూరపియన్ దేశాలలోనూ అమెరికా ఖండంలో మొదటాలోనూ సోషలిస్టు విప్లవం విజయవంతంకావటం, ప్రపంచ సోషలిస్టు నెలకొల్పబడటం-ఇదంతా అక్టోబరు విప్లవంచే ప్రారంభోత్సవం చేయబడిన నూతన ప్రపంచాన్ని విప్లవాత్మకంగా పునరుద్ధరించడమే. ఈనాడు అత్యంత ప్రయోజనకరమైన అత్యంత రాజనీతిగల వర్గంగానూ, సోషలిజానికి అగ్రశ్రేణిగానూ, కార్మికవర్గం ప్రపంచ వ్యాప్తంగా చారిత్రాత్మకమైన పాత్రను నిర్వహిస్తుందని అది తెలియజేసింది. అంతర్జాతీయ కార్మికవర్గపు విప్లవోద్యమాని కది బ్రహ్మాండమైన ప్రోత్సాహాన్నిచ్చింది.

అక్టోబరు విప్లవం, జాతీయ విమోచనోద్యమంలో మార్పును తీసుకువచ్చింది. విముక్త దేశాల ప్రజలను పూర్తి జాతీయ విముక్తి కలించడం సాధ్యమేనని నిరూపించేసింది. మన రాజ్య వ్యవస్థలో సంక్షోభం ప్రారంభమైందని తెలియచేసింది. జాతీయ విమోచన పోరాటాలకు గొప్ప అవకాశాన్ని కలుగజేసింది. వలస సామ్రాజ్యాల పతనం కావడం. ఇంతకు పూర్వం బానిసలుగా వున్న ప్రజలు ఇప్పుడొక చరుకైన, స్వతంత్రమైన శక్తిగా అంతర్జాతీయ జీవితంలో ప్రవేశించడం. సాంఘిక అభ్యుదయంకోసం వారు కృషి చేయడం ఇవన్నీ కూడ అక్టోబరు విప్లవంతోనూ, సోషలిజం యొక్క విజయంతోనూ, ప్రపంచ ప్రజలు సాగించే వ్యవహారాలతోనూ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంతోనూ ముడిపడి వుంది.

శ్రామికవర్గమూ, ఇతర విప్లవ శక్తులూ సోషలిజంకోసం కొనసాగించే పోరాటాన్నీ, వలస విముక్తను వ్యతిరేకంగా పీడిత ప్రజలు సాగించే పోరాటాన్నీ మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవం, ఒకే వాహినిగా ఐక్యపరిచింది. సామ్రాజ్యవాదంపై విజయాన్ని సాధించడంకోసం జాతీయ సాంఘిక స్వాతంత్ర్య పోరాటం విజయవంతం కావడంకోసం కార్మికవర్గ ఉద్యమాన్నీ, జాతీయ విముక్తి పోరాటాన్నీ మిశ్రితం చేయవలసిన అవసరాన్నీ, అలా కలపబడిన ఉద్యమానికుండే శక్తిని అది తెలియచేసింది. ప్రపంచ ప్రజలపై అక్టోబరు విప్లవాత్మక ప్రభావాన్ని చూపించింది. అన్ని దేశాల శ్రామిక వర్గపు మనో నిశ్చయాన్ని అది మరింత పటిష్టమొనర్చింది. సమాజంలో పాలా తరగతులను రాజకీయ జీవితంలో చురుకుగా పాల్గొనేటట్లు ఉత్తేజపర్చింది. శ్రామికవర్గయొక్క, ప్రపంచ మంతటిలోని శ్రామిక ప్రజలయొక్క నిర్మాణ కౌశల్యాన్ని మెరుగు పర్చుకోడానికి చాలవరకు తోడ్పడింది.

అక్టోబరు విప్లవం అమరిక ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి పుట్టిల్లు అయింది. ఈ నాడు ప్రపంచాన్ని సోషలిస్టు పద్ధతులలో పునర్నిర్మించడానికి జరిగే విప్లవ పోరాటాలలో కమ్యూనిస్టు ఉద్యమం అత్యంత బలశాలుడిగల రాజకీయ శక్తి అయింది. శ్రామిక ప్రజల ప్రయోజనాలను గట్టిగా పట్టుకుండకుండానూ కాపాడగల సామర్థ్యం తనకుందని కమ్యూనిస్టు ఉద్యమం అనుభవించినవలసిన ప్యూహాత్మక పంథా ఏమిటో హార్కోలో జరిగిన కమ్యూనిస్టు, కార్మిక పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఆమోదించిన ప్రకటనలోనూ, స్టేట్ మెంట్ లో నూ నిర్వచించబడింది. ఆ నిర్వచనానికి కట్టుబడి పుండటమనేది మార్క్సిజం - లెనినిస్టు పార్టీల లక్షణం.

గడచిన 50 సంవత్సరాలూ, మార్క్సిజం లెనినిజం ఎంత సరియైన సిద్ధాంతమో, దాని శక్తి సామర్థ్యాలు ఏ మేరకు ఉజ్జ్వలం చేశాయి. సంస్కరణవాదానికీ, సోషల్ డెమొక్రసీకి వున్న బలహీనతలు ఏమిటో కూడా ఉజ్జ్వల చేశాయి. మార్క్సిజం-లెనినిజాన్ని అవలంబించిన కమ్యూనిస్టుపార్టీలు ఏ విధంగా సాధించాయని, మార్క్సిజం - లెనినిజానికి బద్ధులు కూడా విప్లవ పద్ధతులాన్ని, పిడివాదాన్నీ ఉపయోగించే పార్టీలు తప్పకుండా నష్టపడతాయని అనుభవమే చెప్పుతోంది.

సామ్రాజ్యవాదానికి అభ్యుదయశక్తులకూ మధ్య పోరాటం

నేడు అభ్యుదయశక్తులకూ, సామ్రాజ్యవాద అభివృద్ధినిరోధకశక్తులకూ మధ్య పట్టు విడువని పోరాటం జరుగుతోంది. చరిత్ర పగతినిరోధించే ప్రయత్నంలోనూ విముక్తికోసం జరిగే మహత్తర విప్లవోద్యమ వెల్లువను అవరోధించే ప్రయత్నంలోనూ, సామ్రాజ్యవాదం చేయని అయిత్యమంటూ లేదు. అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు ప్రపంచ రక్షకభటుడు తానే అన్నట్లు వ్యవహరిస్తోంది. ప్రపంచంలో అనేకచోట్ల పోరాటాలను రెచ్చగొడుతోంది. అమెరికన్ సామ్రాజ్యవాదులు విముక్తిపొందు ప్రజలపై బందిపోటు యుద్ధాన్ని ప్రారంభించారు. వియత్నామ్ ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను వీళ్ళ నులిపివేసి తమ పరిపాలనను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ పరిస్థితులలో దురాక్రమణదారులపై గట్టిదెబ్బ తీయడానికీ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని విజయవంతంగా కొనసాగించడానికీ, అన్ని విప్లవశక్తులమధ్య, అభ్యుదయశక్తులమధ్య, ఐక్యతను పటిష్టం చేయడం అవసరం.

గత 50 ఏళ్ళ అనుభవమూ, విప్లవశక్తుల జాతీయ కర్తవ్యాలూ అంతర్జాతీయ కర్తవ్యాలూ ఒకదానినుండి మరొకదానిని వేరు చేయడానికి వీలులేనవి. మార్క్సిజం-లెనినిజం చేసే ఉపదేశం తెలుగులేనిదని స్పష్టంగా రుజువు చేస్తోంది. శ్రామికవర్గ అంతర్జాతీయతతో విశ్వాసం కలిగివుండటమనేది ప్రతిదేశపు విప్లవోద్యమ ప్రగతికీ, అంతర్జాతీయ విప్లవోద్యమప్రగతికీతప్పనిసరి.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సోవియట్ యూనియన్ ప్రధాన శిబిరంలోవుంది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తన నమ్రత అంతర్జాతీయ కర్తవ్యాన్ని నెరవేర్చుచూనే అభివృద్ధిచెందుతున్న దేశాల సంపదనూ, మార్క్సిజం - లెనినిజానికి బద్ధులు కూడా విప్లవ పద్ధతులాన్ని, పిడివాదాన్నీ ఉపయోగించే పార్టీలు తప్పకుండా నష్టపడతాయని అనుభవమే చెప్పుతోంది.

ఎన్నికలు-ప్రతిపక్షాలు

సాధారణ ఎన్నికలు సమీపించాయి. అన్ని పార్టీలవారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మంత్రులు తదితర పెద్దలు రాష్ట్ర రాజధానులు వదలి దేశంమీదపడి తమ అభ్యర్థులను గెలిపించమని ఓటర్లను ప్రాధేయపడుతున్నారు. ఓటర్లనం ఏవేవో వాగ్దానాలు చేసి ప్రజానీకాన్ని మభ్యపెడుతున్నారు. ప్రజలఅవసరాలు మర్చిపోయి, వరసతప్పి పెంచుకుంటూ పదవులకోసం ప్రాకులాడుతున్నారు. రాజకీయ చదరంగంలో తుట్లలు పన్నుతూ ముందు ముందు తమకు ప్రయోజకరమైన వ్యక్తులను రాజకీయాలనుండి దూరం చేస్తున్నారు. తాముచేసిన తప్పులను ప్రతిపక్షాలపై నెట్టివేస్తున్నారు. ఎక్కువని ప్రగల్భాలు పలుకుతుంటారు అందుకు కారణాలు లేకపోలేదు. కేంద్రాన్ని సమర్థించకపోతే తమ పదవులకు ముప్పు తప్పదని వారి భయం. లేక కాంగ్రెసు టికెట్లు లభించవని భయమేమో, ప్రతిస్వల్ప విషయానికి వర్రించాలంటూ ఢిల్లీ దర్బారుకు పరుగులు తీస్తారు. పరిపాలన శూన్యం, ప్రయాసఅధికం. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి పదిసంవత్సరాలు దాటింది. పంచవర్ష ప్రణాళికలు అమలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకాభివృద్ధిమే కేంద్రమూ స్థానంపలేనని చెప్పారు. పరిశ్రమలు స్థానంతరం దక్షిణ రాష్ట్రాలపై కేంద్రం పక్షపాతం చూపుతున్న సానుభూతి. దానికి ఇస్తున్న ప్రోత్సాహమూ, కమ్యూనిజం విజయం కోసం సోవియట్ ప్రజలు నాగించే పోరాటంలో వారిని ఉత్తేజ పరుస్తున్నాయి. శాంతి కోసం, ప్రజాస్వామ్యం కోసం, సోషలిజం కోసం కొనసాగే పోరాటంలో తమ వర్గ సోదరులతోనూ, ఇతర సోదరులతో మా పార్టీ ప్రజలు అంతర్జాతీయ సంఘీభావ తత్వమూ, స్నేహభావమూ కలిగి వున్నారు.

అక్టోబరు సోషలిస్టు విప్లవం యొక్క ప్రపంచ విప్లవోద్యమం యొక్క చారిత్రక అనుభవం రుజువు చేస్తున్నది ఏమిటంటే, సోషలిస్టు మార్గాన్ని అనుసరించడంద్వారా మాత్రమే శ్రామికప్రజల ప్రధాన ప్రయోజనాలు, సర్వతోముఖ సాంఘిక ప్రగతి సాధించబడతాయి. బహుళ ప్రజానీకపు సహకారంతో పనిచేసే కార్మికవర్గం అదు నిక చరిత్రకు ప్రధాన సంచాలకశక్తిగా వుంటుంది. మార్క్సిజం-లెనినిజం ఒక్కటే అంతర్జాతీయ కార్మికవర్గానికీ, ప్రపంచ సోషలిజానికీ శాస్త్రీయమైన, నిజంగా విప్లవకరమైన సిద్ధాంతం. సోషలిజం, సాంఘిక, జాతీయ విముక్తి కలిగిస్తుంది. వివిధదేశాల ప్రజలమధ్య సమానత్వాన్నీ నెలకొల్పుతుంది. అన్ని పీడితదేశాలకూ, అందరు పీడితప్రజలకూ పునరుజ్జీవనం కలిగిస్తుంది.

శ్రీ రేటూరి నాగేశ్వరరావు

దుస్తూ ప్రజానీకంలో ఓట్లకోసం పాట్లు పడుతున్నారు. ఇదే నేడు కాంగ్రెసు పాలనలో జరుగుతున్న తతంగం. ఇరవై ఏండ్లు గుత్తాధికారం పొందినకాంగ్రెసునేడు ప్రజాభిమానాన్ని కోల్పోయింది. అందుకు కారణం ప్రజల అవసరాలు తీరకపోవడమే.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ మద్రాసు, మహారాష్ట్రం, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మైసూరు, పంజాబు, అస్సాం రాష్ట్రాలలో అధికారంలోకి రాగల అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు గత ఎన్నికలలో పొందినస్థానాలు నెల్లుకోలేక పోవచ్చును కొద్ది మెజారిటీతో అధికారంలోకి రాగలదు. అందుకు గల కారణాలు పరిశీలిద్దాం. ఇటీవల సి. సి. సి. మహాసభల స్థానానికి జరిగిన ఎన్నిక కాంగ్రెసులో రెండు మిత్రులకు దారి తీసింది. మంత్రులలో రెండువర్గాలుఏర్పడ్డాయి తత్ఫలితంగా గ్రామాలలో పట్టణాలలో కాంగ్రెసు రెండు చీలికలయింది. ఇదివర్గాలలో భేదాభిప్రాయాలు అంకురించాయి. టికెట్లు లభించని పెద్దలు ఇండిపెండెంట్లుగా పోటీచేయడానికి నామినేషన్ దాఖలుచేశారు. ఎవరి అభ్యర్థులనువారు గెలిపించు కోవడానికి తంటాలు పడుతున్నారు. ఎన్నికలు జరగకముందే రాష్ట్ర నాయకత్వానికి పోటీచేస్తామని కాంగ్రెసు నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.

రాష్ట్రనాయకత్వానికిపోటీచేయాలనుకున్నవారు తమ తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రయత్నం చేస్తే మూడవసమరం వారికి విజయావకాశముంటుంది. కాంగ్రెసు అన్ని స్థానాలకు పోటీచేస్తున్నది. మార్క్సిస్టు పార్టీ వారు, కమ్యూనిస్టులు, స్వతంత్రులు, జనసంఘం: కాంగ్రెసుతో పోటీచేస్తున్నవి. మరాడు యాభైమోజకవర్గాలలో ఉభయ కమ్యూనిస్టుల మధ్య ముఖాముఖిపోటీ జరుగుతున్నది. ఉభయ కమ్యూనిస్టుల మధ్య నిష్పక్షపాతమైన ఒకంబడిక కుదరకపోవడం దురదృష్టం.

దీనివల్ల కమ్యూనిస్టుల ఓట్లు చీలి మూడవ పక్షంవారి విజయానికి అవకాశాలున్నాయి. అయితే సర్లోండ. బ్యూం. కృష్ణా, గుంటూరుజిల్లాలలో కాంగ్రెసు హెచ్చుస్థానం సంపాదించుకోకపోవచ్చును.

గుంటూరునుండి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కొత్తపల్లి రామయ్య పోటీచేస్తున్నారు వీరితో కాంగ్రెసు టికెట్టు నిరాకరింపబడిన శ్రీ నడింపల్లి నరసింహారావు పోటీచేస్తున్నారు. ప్రతిపక్షాలన్నీ ఆయనను బలపర్చుతున్నాయి. గుంటూరు తదితర ప్రాంతాలలో ఉద్యమం పేద ప్రజానీకం కలదానే. వీరిలో ఎవరు విజయ లక్ష్మిని వరిస్తారో అని ఆంధ్ర ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. శ్రీకాకుళం, విశాఖపట్టణం చిత్తూరు, కర్నూలు, హిందూపురం లోక్‌సభ స్థానాలలో పోటీ తీవ్రంగా ఉన్నది.

ఆంధ్ర ప్రదేశ్ అంటే కేంద్రానికిగడ్డువ తన్నుపనే వస్తారు. కాని ఆంధ్ర నాయకులు కేంద్రంలో మన రాష్ట్రానికి వలసకూడి వైఖరి ప్రదర్శిస్తున్నది. నిజంచెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ అంటే కేంద్రానికి చిన్నచూపు. అందుకు తగినట్లు ఆంధ్రదేశ అవసరాలను గూర్చి కేంద్రంలో సంప్రదించే నాయకులు లేరు.

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపురోభివృద్ధికి పాటుపడే వారికి నేడు మనం ఓటు వేయాలి. కాంగ్రెసు నాయకులు రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడే (ఇటీవల కాలం ఉక్కు కర్మాగార ఉద్యమంలో మన నాయకులు ప్రదర్శించిన వైఖరే అందుకు ప్రబల నిదర్శనం.) నాటి కాంగ్రెసు నాయకులకు నేటి ప్రజలే పాఠం చెప్పవలసిన అవసరం ఏర్పడింది. నేడు రాష్ట్రంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి బదులు ప్రజలకు తుపాకీ గుండుమూగాభియ పెడుతున్నది. (ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన కాల్పులే అందుకు నిదర్శనం.)

విశాఖలో నిర్మించవలసిన కర్మాగారానికి నిధులు లేవని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన చేసింది. ఇదికేవలం మనల్ని నమ్మించి వంచించడమే. మన రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం నిర్మించడం ఇటు పాటు రాష్ట్ర నాయకులకు ఇష్టం లేదు. వారి ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగి ఉపేక్షకంగని వింత ప్రకటన చేసింది. "మద్రాసు రాష్ట్రంలో ఉక్కు కర్మాగార స్థాపన తత్వం"అని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంగా కోయంబత్తూరులో ప్రకటించారు. మన రాష్ట్రానికి లేని నిధులు మద్రాసుకు ఎట్లు లభించాయి? ప్రతి ఏడు జరిగే కాంగ్రెసు మహాసభలకు ఎంతఖర్చుపెడుతున్నదీ? విదేశ నాయకులు వస్తే వారి ఆదంబరాలకు ఎంత ఖర్చుపెడుతున్నదీ? కాంగ్రెసు మంత్రుల పర్యటనలకు ఎంత ఖర్చుపెడుతున్నదీ? వీటన్నిటికి నిధులున్నాయి.మన రాష్ట్రావసరాలు తీర్చేందుకు కేంద్రానికి నిధులు లేవు. పైపెచ్చునాటికి అదు తగ్గినే ఆ ధనంతో చిన్న కర్మాగారం నిర్మించ వచ్చు. విశాఖలో ఉక్కు కర్మాగార స్థాపన జరగకపోవడమే కేంద్రంలో మనసహస్థానికి ఎంత పలుకుబడి ఉన్నదో స్పష్టపడుతున్నది.

విశాఖపట్టణం లోక్‌సభకు ప్రముఖ ప్రజా నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం పోటీ చేస్తున్నారు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు లోక్‌సభలో ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతయిన అవసరం. వారిని గెలిపించడం ఓటర్ల ప్రధాన కర్తవ్యం. తపాకాయ గుర్తుకు ఓటు వేయండి శ్రీ గౌతు లచ్చన్నగారు లోక్‌సభకు పోటీచేస్తున్నారు. వారు కూడా లోక్‌సభలోఉండటం మనకెంతైనా అవసరం కొన్ని స్థానాలనుండి కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వారిని గెలిపించి కాంగ్రెసు అభ్యర్థులను ఓడించవలసిందిగా ఓటరులకూ కోరుచున్నాము. ప్రతిపక్ష పార్టీల సభ్యులను లోక్‌సభకు గెలిపించడం వల్ల మన రాష్ట్ర పురోభివృద్ధికి వారు పాటు పడి కనీసం వారయినా కేంద్రాన్ని ఒత్తిడి

(మిగతా 4 వ పేజీలో)

వర్ధమాన దేశాలకిచ్చే సహాయంపట్ల పొడసూపిన రెండు దృక్పథాలు

తరతరాలకి అభివృద్ధి చెందడానికి దారాపు అన్ని వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం అవసరమవుతుంది. ఆ దేశాలు ఈ సహాయాన్ని పెట్టుబడిదారీ దేశాలనుండీ సోషలిస్టు దేశాలనుండీ కూడ పొందుతున్నాయి. కాని తీసుకోవటికి తేడా వుంది. ఈ వర్ధమాన దేశాలకు పూర్వం యజమానులుగా వున్న పశ్చిమ పెట్టుబడిదారీ దేశాలు వాటిపై తమ పాతకోపిడీ విధానాన్నే సుస్థిరం చేసుకోవాలని కోరుతున్నాయి. దోపిడీనుండి విముక్తిపొంది నూతన సమాజాన్ని నిర్మించుకుంటూన్న సోషలిస్టు దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు పూర్తి విముక్తికి సహాయపడాలని కోరుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాలు "ఉదారమైన"వరకు నట్టిస్తున్నాయి కాని నిజానికి అవి, వర్ధమాన దేశాల స్వాతంత్ర్య, స్వయంపోషక అస్తిత్వాభివృద్ధిని నిరోధిస్తున్నాయి. అంతేగాక ఆ దేశాలలో పెట్టుబడిదారీ పద్ధతి ఉత్పత్తే కొనసాగేటట్లు చేయాలని చూస్తున్నాయి. ఈ దేశాలలోవున్న సహజ సంపదలను తాము కోరుకోవడమే వారి ఉద్దేశం.

సోషలిస్టు దృక్పథం

వర్ధమానదేశాలతో సంబంధాలవిషయంలో సోషలిస్టు దేశాలు అవలంబించే దృక్పథం పూర్తిగానేవేరు. ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజలకు తాముఇచ్చే ఆర్థిక సాంకేతిక సహకారం కొత్తగా స్వాతంత్ర్యం పొందినదేశాల రాజకీయ స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడానికీ, ఆర్థిక స్వయంపోషకత్వాన్ని నెలకొల్పడానికి ఆయా దేశాలలోని గ్రామీణ ప్రజానీకపు జీవన వ్యయప్రమాణాలను పెంచడానికి తోడ్పడాలని సోషలిస్టు దేశాలు భావిస్తున్నాయి.

అయితే స్పష్టమైన ఉదాహరణ ఇది. ఐక్య అరబ్ రిపబ్లిక్ కాంగో దేశస్థులను అలజడిపర్చినప్పుడు 1964, 65 సంవత్సరాలలు అమెరికా అదేదానికి "సహాయం" 94.0 శాతం తగ్గించివేసింది. అదనపుయుద్ధ సోషలిస్టు దేశాలు ఆ విపత్తు కష్టాలను అధిగమించడ

రేడియో

గురువారం ఫిబ్రవరి 9
శక 1888 ★ సూచి : 20

విజయవాడ

357.1 మీ. (840 కిలోసైకి)

ఉదయం: 6.00 వందేమాతరం-సుప్రభాతం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు రేటులు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 క్లారినెట్; 7.30 సంస్కృత పాఠం; 7.45 సంగీత శిక్షణ; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 లోలేటి వెంకటేశ్వర్లు; 9.0 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 క్లారినెట్; 1.30 అం. వా; 1.40 హిం వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామసీమ; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంట సీమలు; 7.00 తె.వా; 7.15 దీక్ష; 7.30 తరంగం; 7.45 రాగం, తానం, పల్లవి; 8.30 న్యూస్ రీల్; 8.40 చిత్ర తరంగిణి; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 అఖిల భారత రూపక కార్యక్రమం; 10.00 పురందరదాస సంగీత రూపకము; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకి)

ఉదయం: 6.00 వందేమాతరం-సుంగళ ధ్వని-కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. వలె; 7.30 సంస్కృతపాఠం; 7.45 సుగమంగీత; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 శ్రీలకు - ఉర్దూ; 1.30 అం. వా; 1.40 చిత్రపట్టే; 1.50 తె. వా; 2.00 లలిత సంగీతం; 2.10 ఉ. వా. 2.20 ఎమ్. ఎమ్. గోల్వాల్‌కర్; 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి రిలే; 5.50 వి. రిలే; 6.00 అం. వా; 6.05 ప్రాం వా; 6.15 ప్రాం. వా. ఉర్దూ; (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 వ్యాపారాంశ విషయాలు; 7.00 తె.వా; 7.15 దీక్ష; 7.30 వి. రిలే; 7.45 వి. రిలే; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 లలిత సంగీతం; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం; 10.00 వి. రిలే; 10.30 అం. వా; 10.35 హిం.వా; 10.40 వాతావరణ సూచన-జనగణమన -సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలోసై)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

89.42 మీ. (3355 కిలోసై.)
[హైద్రాబాద్ మాత్రమే]
6.00 హై. ఎ. వలె; 7.45 సమాప్తి;

62.50 మీ (4800 కిలోసై)
6.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
11.45 క్లారినెట్; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె. 1.00 వి. బాలసుబ్రహ్మణ్యభాగవతార్; 1.30 హై. ఎ. వలె; 2.10 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్; 2.20 హై. ఎ. వలె; 2.30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. 9.15 వార్తలు. 9.20 విరామ సంగీతం; 9.30 హై. ఎ. వలె; 10.40 ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.1 మీ. (1420 కిలోసైకి)

ఉదయం: 6.00 వందేమాతరం, సుంగళ గానం; 6.40 అం.వా; 6.45 వాద్యసంగీతం; 7.00 తె. వా; 7.15 సంగీతపాఠం; 7.30 అహింసయిన్ కథలర్; 8.00 అం.వా; 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నం: 11.35 ప్రాంతీయ శ్రేయిదగళ్; 1.00 ఆంగ్లం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 మహిళా మండలి శ్రీల కార్యక్రమం; 2.30 సమాప్తి. (5.30నుండి6.40వరకు 60.98మీ. పై చూడు)

సాయంత్రం: 5.30 ఆంగ్లమున; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయశ్రేయిదగళ్; 6.20 వాతావరణసూచన-స్థానికప్రకటనలు. 6.45 తాంగి సుందరరాజన్; 7.00 తె. వా; 7.15 7.30 విశ్వవిద్యాలయాలకు; 8.00 ఆంగ్లం; 8.15 అంజలి; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.45 వాద్యసంగీతం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం; 10.00 వి. ; 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

తమ పార్టీ కార్యక్రమాన్ని మరచిపోయిన మార్క్సిస్టులు

శ్రీ పుల్లారెడ్డి అస్తవ్యస్త ఆరోపణలకు సమాధానం

శ్రీ ఆదినారాయణరెడ్డి

జనవరి 31-1-67 లో శ్రీపంజ్ర పుల్లారెడ్డి "రేషనిస్టుల నగ్న స్వరూపం అన్న వ్యాసంలో "తమను భారత ప్రభుత్వం జాతీయ బూర్జువా నాయకత్వంలో వుందని చెప్పడం వారిపట్ల దృక్పథానికి ఒకదిమ్మా" అని విమర్శించారు.

"భారతదేశ స్వతంత్ర ఆర్థికాభివృద్ధి పెట్టుబడిదార్లచే అయినప్పటికీ కీలక పరిశ్రమల స్థాపన సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు వ్యతిరేకం. అందువల్ల అవి సామ్రాజ్య వ్యతిరేక స్వభావంగలవి. అంతేగాక, దూస్వాములు సంస్థానాధీశుల ప్రయోజనాలకు కూడా వ్యతిరేకం. అవి ఫ్యూడల్ వ్యతిరేక దిశను వ్యక్తం చేస్తాయి. వారి బొంబాయి తీర్మానంలో చెప్పుకొన్నారు." అని వ్రాశారు.

అయితే ఈ విషయాన్ని గురించే 1956 లో పాల్ఘాట్‌లో జరిగిన నాల్గవ పార్టీ మహాసభలో తీర్మానంగురించి శ్రీ నంబూద్రిపాడ్ తన ముసాయిదా (100 వ పేజీ) ఈ విధంగా వ్రాశారు.

"పాలకవర్గమైన జాతీయ బూర్జువాదాని ప్రభుత్వానికి సంబంధించిన విధానాలను ఆవరణను ఆంధ్రకాష్ట్రపై విషయంలో పాల్ఘాట్ మహాసభ తీర్మానం ఇటు అతివాద సెక్టేరియన్ ధోరణిని, అట్టుమితవాద అసహకారవాద అంచనాలను పూర్తిగా త్రోసిపుచ్చింది. ప్రభుత్వ విధానాల్లోగల మంచి చెడ్డలను బయటికి లాగింది. అందేగాక మంచి చెడ్డల రెండింటికి కారణం పాలకవర్గ పార్టీ స్వభావంలోను, అది వెలకోల్పిన రాజ్యాంగ స్వభావంలోనువున్నట్లు తేల్చిచెప్పింది. అంటే పాలకవర్గపార్టీకి నాయకత్వం వహించుకున్న బూర్జువావర్గం, ఫ్యూడల్ కోటరీ వర్గాలను నిర్మూలనచేసి, ఫ్యూడల్ భూస్వాములను పెట్టుబడిదారీ భూస్వాములుగా మార్చే విషయమై అనక్తి కలిగివుంది. ప్రభుత్వరంగాన్ని విస్తరింపజేసి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో నిజానికి పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధి చేయడానికి అది అవసరమే. ఇంకా ఆతీర్మానంలో ఇలావుంది. ఈప్రభుత్వ లక్ష్యాలు, అది తీసుకునే చర్యలు, కడకు సామ్రాజ్య వాదంతోనూ, ఫ్యూడలిజంతోనూ, ఒక్కొక్కప్పుడు బూర్జువాలోని ఒక భాగం యొక్క సంకుచిత ప్రయోజనాలతోనూ ఘర్షణకు దారి తీసే విధంగా పరిణమిస్తాయి. (జీవితభీమా జాతీయం చేసిన సందర్భంలో బూర్జువావర్గంలోని ఒక భాగం వ్యతిరేకించిన ఉదాహరణ)

ప్రజాతంత్ర ఉద్యమం దృష్ట్యా ప్రభుత్వ విధానాలకు గల అభ్యుదయ ప్రాధాన్యతను ఆ తీర్మానం నొక్కి చెప్పిన తర్వాత, ఆవిధానాలను, చర్యలను అరమరికలు లేకుండా బలపరచాలని ఉద్బోధించింది. అయితే అదే సమయంలో తీర్మానం మరొక విషయాన్ని కూడా తేటతెల్లం చేసింది. అదేమంటే సామ్రాజ్యవాదానికి భారత ప్రభుత్వానికి మధ్య నానాటికి తీవ్రమయ్యే ఘర్షణ స్థూలరీతిని, బూర్జువా ప్రభుత్వ అవసరాలకు మధ్యగల ఘర్షణ. ఈ ఘర్షణల్లో తాను బలపడాలని బూర్జువా వర్గం చేసే ప్రయత్నాలూ, ఇవన్నీ ప్రభుత్వ ఆంతరంగిక విధానాలు. ప్రజాతంత్రకరంగాను, అభ్యుదయకరంగానూ పరిణమించేట్లు చేస్తాయనిగాని, భావించడం పొరపాటు అగుతుందని హెచ్చరిక చేసింది. అందువలన సామ్రాజ్యవాదానికి ఫ్యూడలికానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకునే ప్రతి ఒక దర్యాప్తు మనం బలపరచాలి. అలాగే ఆ వర్గాలకు లోబడ్డదే ప్రభుత్వ విధానాలన్నింటినీ ప్రతిఘటించి పోరాడాలి" అని ఆ తీర్మానం నిర్దేశించింది.

శ్రీ నంబూద్రిపాడ్ వివరణ

102-103 వ పేజీ శ్రీ నంబూద్రిపాడ్ ముసాయిదా.

యిదే సమస్యలు మరొకసారి తీవ్ర రూపంలో విజయవాడలో జరిగిన ఆరవ మహాసభలో ఎదురయ్యాయి. అక్కడకూడా మరల మితవాద అవకాశవాద ధోరణిని, అతివాద సెక్టేరియన్ ధోరణిని ముందుకు తీసుకొనివచ్చారు. చివరికి ఆమోదింపబడిన తీర్మానం ఈ రెండు పెడధోరణులను నిరాకరించింది. పాల్ఘాట్‌లో ఆమోదింపబడిన విధానాన్నే విజయవాడ తీర్మానం అంగీకరించింది. ఆ తీర్మానంపై కామ్రేడ్ ఎ. కె. జి. చేసిన ప్రసంగంలో ఇలా స్పష్టంగా చెప్పారు. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించి పరదేశాధిపత్యాన్ని అంతమొందించి, ఆర్థికపరమైన స్వతంత్రతను సాధించడానికి ప్రజాతంత్ర విప్లవం అవసరమని మేము నొక్కి చెప్పుకున్నాం. ఎందుచేతనంటే దాని ఎనేమేనా ప్రసంగ పోకడలు విప్లవమూ, జాతీయ విముక్తి ఉద్యమమూ యుద్ధపద్ధతులలోకన్నా, శాంతి పరిస్థితుల్లో అభివృద్ధి అవుతాయా లేవా అనేది ఆధారపడి వుంది. శాంతియుత సహజీవనాన్ని సోషలిజం, పెట్టుబడిదారీ విధాల మధ్య యథాతథ స్థితిగా (స్టేటస్‌కో) భావ్యం చెప్పకూడదు. శాంతియుత సహజీవనమంటే పెట్టుబడిదారీ విధానానికి సోషలిజానికి మధ్య శాంతియుత పోటీ అనే అర్థం. కాబట్టి అది సామ్రాజ్యవాదంతో జరిపే ఒకానొక "ప్రత్యేక పోరాటం" అని వ్రాశారు.

చైనా పార్టీ వైఖరి మార్పు

చైనా పార్టీలో ప్రభుత్వంలో వచ్చిన మార్పును గురించి శ్రీ నంబూద్రిపాడ్‌కూడా తన ముసాయిదాలో 77వ పేజీలో ఈ విధంగా పేర్కొన్నారు.

"మారిన దశకు సంబంధించిన వ్యవహారాలను అందవా వేయడంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న వైఖరిని మొదటిసారిగానే హృదయ వెలిబుచ్చిన చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆ తరువాత రోజులలో సోవియట్ పార్టీ తీసుకొన్న చొరవను వ్యతిరేకించే వైఖరి తీసుకొన్నారు. ఇరవయ్యో మహాసభలో తీసుకొన్న నిర్ణయాలపై 1956 లో చైనా నాయకులు వ్రాసిన వ్యాసాలు స్వభావంలోను, శైలిలో మారా నిర్మాణాత్మకంగా వున్నాయి. కానీ 1960 లో లెనినిజం చిరస్థాయి అనుకూల అని అనుచితకారం పత్రికలో సోవియట్ పార్టీని వ్యతిరేకిస్తూ వ్రాశారు."

అప్పటి, శ్రీ నంబూద్రిపాడ్, చైనా ప్రకటించిన నెహ్రూ అధ్యక్షత వింతనపై మరి కొంత వివరణ అనే దానిపై యిలా వివరించారు.

"ముఖ్యంగా భారతచైనా సరిహద్దు సమస్యపై వారు తీసుకొన్న వైఖరి వలన మన పార్టీలో తీవ్ర పరిణామాలు ఏర్పడ్డాయి. సోవియట్ పార్టీ కంటే వలసదేశాల ప్రజల మన్నన్నత్వం తమకే బాగా తెలుసునని చైనా పార్టీ అగ్రనాయకులు ఒకసారి అనడం జరిగింది. సోషలిస్టుదేశాలతో భారతదేశ సంబంధాలు మరింత సన్నిహితమైనవి. స్నేహ సంబంధాలు పెరిగినవి. దేశం యొక్క అంతర్జాతీయ ప్రతిష్ఠ పెరిగింది.

ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికాదేశాలలో ఈ ప్రతిష్ఠ పెరిగింది. దాదాపు 1958 నుండి భారతదేశ విదేశాంగ విధానం మరొక కొత్త దశలో ప్రవేశించింది."

ముఖ్యంగా ఇంత ఉన్నత దశకు పెరిగిన ఇండియా విదేశాంగ అలీన విధానం 1958 నుండి మారడానికిగల ప్రబల కారణాన్ని గురించి ఆలోచించేముందు మన మన పొరుగునవున్న ఒక పెద్ద దేశం చైనాలో ఎలాంటి మార్పు 1958 నుండే ప్రవేశించిందో పరిశీలించటం అవసరం. సోవియట్ కూటమిలో ప్రవేశించిన పాకిస్థాన్ ప్రభుత్వ పర్యవల్ల భారతదేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేకత పెరిగిన సందర్భంలో, ఆసియాలో కూటమిలో చేరిన పాకిస్థాన్‌లో చైనా దౌత్యమిక పూనుకోవటంలోని అర్థమేమి? శాంతియుత కొనుగోలు తన ప్రధాన పాత్రగా భారతదేశం స్వీకరించిన దశలోనే చైనా శాంతియుత సహజీవనం వర్గ పోరాటాలను నిస్తేజగావేదిగాను, అది సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదార్లకు పనుకోగాదేనా భావించి వ్యతిరేకించడం మొదలుపెట్టింది. శాంతియుత సహజీవనం విధానంపై చైనా అవలంబించిన వైఖరిని ఇండియా మార్క్సిస్టుపార్టీ అగ్రనాయకుల్లో జ్యోతిబాసు, నిరంజన్ సేన్‌లు తమ "సిద్ధాంత వివాదం మా వైఖరి" అనే పుస్తకంలో యిలా వివరించారు

"శాంతియుత సహజీవన సిద్ధాంతం ఓం ప్రకటంగా ప్రతిపాదించింది లెనిన్. సోవియట్ పార్టీ 14-15 కాంగ్రెస్‌లకు తాను యిచ్చిన నివేదికల్లో దీన్ని మరింత విపులీకరించింది స్టాలిన్, అంటూ ఈ విషయంలో చైనాది తప్పు"ని వారు చెప్పారు.

"శాంతియుత సహజీవనంకోసం పోరాటాన్ని నడపాల్సిన అవసరాన్ని మేము నొక్కి చెపుతున్నాం. ఎందుచేతనంటే దాని ఎనేమేనా ప్రసంగ పోకడలు విప్లవమూ, జాతీయ విముక్తి ఉద్యమమూ యుద్ధపద్ధతులలోకన్నా, శాంతి పరిస్థితుల్లో అభివృద్ధి అవుతాయా లేవా అనేది ఆధారపడి వుంది. శాంతియుత సహజీవనాన్ని సోషలిజం, పెట్టుబడిదారీ విధాల మధ్య యథాతథ స్థితిగా (స్టేటస్‌కో) భావ్యం చెప్పకూడదు. శాంతియుత సహజీవనమంటే పెట్టుబడిదారీ విధానానికి సోషలిజానికి మధ్య శాంతియుత పోటీ అనే అర్థం. కాబట్టి అది సామ్రాజ్యవాదంతో జరిపే ఒకానొక "ప్రత్యేక పోరాటం" అని వ్రాశారు.

"మారిన దశకు సంబంధించిన వ్యవహారాలను అందవా వేయడంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న చొరవను మొదటిసారిగానే హృదయ వెలిబుచ్చిన చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆ తరువాత రోజులలో సోవియట్ పార్టీ తీసుకొన్న చొరవను వ్యతిరేకించే వైఖరి తీసుకొన్నారు. ఇరవయ్యో మహాసభలో తీసుకొన్న నిర్ణయాలపై 1956 లో చైనా నాయకులు వ్రాసిన వ్యాసాలు స్వభావంలోను, శైలిలో మారా నిర్మాణాత్మకంగా వున్నాయి. కానీ 1960 లో లెనినిజం చిరస్థాయి అనుకూల అని అనుచితకారం పత్రికలో సోవియట్ పార్టీని వ్యతిరేకిస్తూ వ్రాశారు."

మార్క్సిస్టుపార్టీ కార్యక్రమంలో "భారతదేశ అలీన విధానం బలహీన సమర్థనున్నప్పటికి భారత బూర్జువా వర్గానికి సామ్రాజ్యవాదానికి వైరుధ్యాలకొనసాగుతూనేవున్నవి. కాశ్మీర్ సమస్య విషయంలోను, ఆ సందర్భంగా సామ్రాజ్యవాదులు చేసిన కుట్రలలోను ప్రజలపక్షపాతి మూలకంగా వాషింగ్టన్ అమెరికా వైఖరిని ఎండగడుతూ బహిర్గతమైనది అని వ్రాశారు. అట్లే వీరి పుస్తకం 73 వ పేజీలో ఇలా వ్రాశారు:

"చైనా పార్టీ ఆదిలో సిద్ధాంత సమస్యలపై వివాదంలో గొప్ప సహనాన్ని నటించిన వైఖరిని ప్రదర్శించింది. కాని, తదుపరతరువాత ఇతర పార్టీల కమ్యూనిస్టులకులోనై తీవ్ర వర్గాలు తీసు కోవారంభించింది. యిప్పుడది రివిజనిజాన్ని ఎదుర్కొడానికి ఒక సద్దతిగా వివిధ పార్టీలలో దీనికుకు కూడా పిలుపిచ్చింది. ఇది విడి పార్టీల నుంచి నిజమైన మార్క్సిస్టులను తొలగించి గోరుతున్న రివిజనిస్టులకు మాత్రమే దోహదపడుతుంది."

చైనా ఆవలంబించేవిధానాలు విడివాదంలో కూడినవని, భారతదేశాన్ని చైనా చేసిన పరిశీలన ప్రమాదకరమైనదని, భారతదేశంపై అది జరిపిన మిలిటరీ దాడులు ఫలితంగా అభివృద్ధి నిరోధక శక్తులు బలపడడం ప్రభుత్వం మితవాదం వైపు మొగ్గడం, భారత కమ్యూనిస్టు పార్టీలో ఘర్షణలు పెరిగి దీనికి రావడానికి దారితీయడం చైనా అనుసరించిన విధానాలే కారణమని మార్క్సిస్టుపార్టీ ముఖ్య నాయకులు వారి వారి రచనలలో స్పష్టంగా వ్రాసిపెట్టారు. భారత ప్రభుత్వం మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు ఒత్తిడికి లోనై సామ్రాజ్య వాదుల అంక చేరడానికి భారత కమ్యూనిస్టుపార్టీ దీలడానికి చైనా అవలంబించిన కారణాలే ముఖ్యమని భారత కమ్యూనిస్టుపార్టీ చెబితే మమ్ము చైనా ఏమంటున్నారని వారిని ఐ.టి.యిగా మనిచేస్తున్నారని మార్క్సిస్టుపార్టీ వారు నిందిస్తున్నారు. మరి మీ ముఖ్య నాయకులు జ్యోతిబాసు, శ్రీ నంబూద్రిపాడ్ వారి వుస్తకాల్లో వ్రాసిపెట్టారు. మార్క్సిస్టు పార్టీ అయ్యి వేసి అమ్మింది, అంటూనే ఆ వాక్యాలు బయ్యాయి.

మార్క్సిస్టుపార్టీ కార్యక్రమంలో "భారతదేశ అలీన విధానం బలహీన సమర్థనున్నప్పటికి భారత బూర్జువా వర్గానికి సామ్రాజ్యవాదానికి వైరుధ్యాలకొనసాగుతూనేవున్నవి. కాశ్మీర్ సమస్య విషయంలోను, ఆ సందర్భంగా సామ్రాజ్యవాదులు చేసిన కుట్రలలోను ప్రజలపక్షపాతి మూలకంగా వాషింగ్టన్ అమెరికా వైఖరిని బహిర్గతమైనదని వ్రాశారు. అట్లే వీరి పుస్తకం 73 వ పేజీలో ఇలా వ్రాశారు:

"చైనా పార్టీ ఆదిలో సిద్ధాంత సమస్యలపై వివాదంలో గొప్ప సహనాన్ని నటించిన వైఖరిని ప్రదర్శించింది. కాని, తదుపరతరువాత ఇతర పార్టీల కమ్యూనిస్టులకులోనై తీవ్ర వర్గాలు తీసు కోవారంభించింది. యిప్పుడది రివిజనిజాన్ని ఎదుర్కొడానికి ఒక సద్దతిగా వివిధ పార్టీలలో దీనికుకు కూడా పిలుపిచ్చింది. ఇది విడి పార్టీల నుంచి నిజమైన మార్క్సిస్టులను తొలగించి గోరుతున్న రివిజనిస్టులకు మాత్రమే దోహదపడుతుంది."

చైనా కమ్యూనిస్టుపార్టీ సామ్రాజ్య లక్షణాలు సంక్రమించి జేరుకున్నదని, ఇతర దేశాలపైన సామ్రాజ్య దాడులు తీవ్రతమవ్వడం విస్తరణకు పూనుకొన్నదని శ్రీ డాంగే చెప్పినట్లు శ్రీ పుల్లారెడ్డిగారు చెపుతున్నారు.

డాంగే చెప్పిన చెప్పకోయిన వాస్తవం చెబుతున్నదేమిటి పాకిస్థాన్‌తో భారతదేశం యుద్ధంలో వుంటూ చైనా భారతదేశానికి అర్థమేమిటం సంపదలనే అర్థమేమి. దాన్ని మార్క్సిస్టుపార్టీ (బెంగాల్ పార్టీకాదు. మాత్రమే బహిరంగంగా ఖండించిం కూడా) 1959 లో మావో మోహన్ రేఖకు దక్షిణంగా ఉన్నప్పుడు పరిశీలించిన చైనా ప్రధాని చౌ ఎన్‌లై విదేశం సామ్రాజ్య లక్షణంగాక మరేమిటి, 1962 అక్టోబర్‌లో భారతదేశంపై చైనా జరిపిన దాడిని గురించి తన సొంతమాటలలో సంబూద్రిపాడ్ 13 పేజీలో ఇలా వ్రాశారు. "భారతదేశంలోని పరిస్థితిపై ప్రజలకు గల అనేకరకాల అసంతృప్తిని చూసి అదు మిలిటరీ రీత్యా పొత్తిడితెచ్చిన పక్షంలో పరిస్థితిని మరింత బలహీనపడి విప్లవ శక్తులు దాగా బలపడగలవని చైనావారు అర్థం చేసుకున్నారు. కాని ఆచరణలో జరిగింది వేరు. వారు తెచ్చిన వత్తిడి మూలకంగా పరిస్థితి మరింత బలపడింది. ముఖ్యంగా అభివృద్ధి నిరోధక శక్తులు బలపడ్డాయి. పార్టీయేతర ప్రజాసామాన్యంలోనే కమ్యూనిస్టు పార్టీ పేరు పడడానికి మాత్రమే వారి దర్యాప్తు పనియోగపడింది. మన పార్టీలోని మర్మణలు మరింత యెక్కువగావడం. ప్రభుత్వ విధానాలు మరింత మితవాదం వైపుకు మరలడం సంభవించింది."

ఈ రకంగా భారతదేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు బలపడడానికి ప్రభుత్వం మరింత మితవాదం వైపు మరలడానికి, పార్టీలో ఘర్షణలు పెరిగి దీనికి సామాన్య ప్రజలనుండి దేవుపడడానికి, చైనా విధానంలో ఎంతటిమార్పు వచ్చిందో దాని దుష్ఫలితాలు భారత ప్రభుత్వంమీద మితవాద అభివృద్ధినిరోధకవర్గాల వత్తిడికి లోనుగావడానికి ఏవిధంగా కారణమైంది పై సంపుటన అర్థం కావడంలేదా దీనంతటికి చైనా అనుసరించే విధానమే కారణం కాదా?

చైనా వివాదంపట్ల వైఖరి

ఇక చైనా ఎడల ఎవరు అనుసరించిన విధానం సరియైనది అంటూ భారత కమ్యూనిస్టుపార్టీ చైనా విషయంలో చేసిన తీర్మానాన్ని శ్రీ పుల్లారెడ్డి ఈ విధంగా చెప్పారు. "చైనాలో శాంతియుత పరిష్కారం కొరకు మన ప్రభుత్వం మన ప్రజల క్షేమం కొరకు మనదేశ క్షేమం కొరకు ప్రత్యక్షంగాగాని, యితర స్నేహ దేశాల ద్వారాగాని, చొరవ తీసుకోవాలని, చైనాతో నిర్ద్వంద్వ సంధి ఒకరు బహిర్గతం చేయకోనుటకు ప్రతిపాదన చేయాలి. అని తీర్మానించారు. అయినా వారు చిత్తశుద్ధితో చేసినది కాదేమి. అందులోనే చైనా ఇండియా యెడల శత్రుభావం కలిగివుందని చెప్పనే చెప్పారు మాకు"మని. శ్రీ పుల్లారెడ్డి గారు చూపెడుతున్న ఆరోపణ. అయితే చైనా ఇండియా యెడల శత్రుభావంతోవుందని చెప్పడానికి అనేక ప్రత్యక్ష కారణాలు, మన ప్రజలు అనుభవం ద్వారా తెలుసుకొన్న విషయాలు అనేకం వున్నాయి. వాటన్నింటిని శ్రీ పుల్లారెడ్డి ప్రజల మనోభావాలనుండి తుడిచివేయడం అసాధ్యం.

కాశ్మీరును పాకిస్థాన్‌కు యివ్వలేనూ అదేరకం తోగలదివదాన్నిమనం పరిష్కరించుకోవాలని అమెరికా మన ప్రభుత్వం పై తెస్తున్న ఒత్తిడి జగద్విదితం అమెరికా తెస్తున్న ఈ ఒత్తిడిని సమర్థించే వారు భారత దేశంలో కనుపడుతారు. అని శ్రీ పుల్లారెడ్డిగారు తన వ్యాసంలో వ్రాశారు. భారత దేశంలో అమెరికా అనుకూల వర్గాలున్నా వుండేవారు చాలా మైనారిటీయేగానీ, అ అమెరికా చేస్తున్న ఈ కార్యానికి చైనా ప్రభుత్వం తన సంపూర్ణ సహకారాన్ని (పాకిస్థాన్; భారత్‌కుమొన్నజరిగినయుద్ధంలో) అమెరికా అయుధాలతోపాటు చైనా ఆయుధాలు అందజేసినందేమి. చైనా భారతదేశ సరిహద్దు రెండవ యుద్ధరంగాన్ని ఏర్పరచుకుపోవడం కాదా? మరొక ఉదాహరణ:- శ్రీ నంబూద్రిపాడ్ తన ముసాయిదా (115 వ పేజీలో) యిలా వ్రాశారు, "చైనా ప్రభుత్వ పరివర్తన 81 దేశాల కమ్యూనిస్టు వర్కర్ల పార్టీల మాస్కో ప్రకటనలోని దృక్పథానికి విరుద్ధంగా వుందని స్పష్టం చేయవలసి వుంది. కమ్యూనిస్టుపార్టీ పాలకవర్గంగావున్న ఏదేశ ప్రభుత్వమైనా. అన్ని దేశాలతో ముఖ్యంగా భారత దేశంలాంటి శాంతి సహజీవనం అనే అలీన విధానాన్ని అనుసరించే అలీన రాజ్యంతోగల సరిహద్దు సమస్యను సంప్రదింపుల ద్వారానే పరిష్కారం చేసుకోవాలన్న స్పష్టమైన మార్క్సిస్టుదృక్పథం వుంటుంది. ఇదున్న పొరుగునున్న దేశంలోని మార్క్సిస్టు పార్టీవారు అర్థంచేసుకుని కల్పించినప్పటికి వారున్నిటిని అధిగమించి బహిర్గతం ఏర్పరచుటకు భారతకమ్యూనిస్టుపార్టీ కృషిచేసింది. అని నొక్కివేసింది. కానీ యిక బహిర్గతంచుట కుదరకుండా పుచ్చుటకు, ఆంధ్ర పత్రికలో, బెంగాల్ రాష్ట్రాలలో శ్రీ పుల్లారెడ్డిలాంటి దుష్టబుద్ధిగలవాళ్లు బయంగాపుచ్చడంవల్లనేనేది స్పష్టమయింది. కమ్యూనిస్టుపార్టీ దీర్చింది మే మే నని కొంతకాలం క్రిందట మార్క్సిస్టులే ప్రచారం చేశారు. యీరోజు ఆ నిందను యితరులపై మోపుతున్నారు దీనంతటికి బయటెలోకాలలోనే ప్రజలు తమ సహకారం ప్రకటించినవారు. కాపున అందుకై నేనేమాత్రం సంచిది.

భారత, ప్రత్యామ్నాయ వాదనల నుంచి చెడ్డలలోకి పోకుండా. మేక్ మోహన్ రేఖకు దక్షిణమునావున్న భూభాగం అనేక సంవత్సరాలుగా భారతప్రభుత్వం ఆధీనంలో వుంది. కాబట్టి అది భారతదేశంలో నిభాగమేనని. అది ఎప్పటికి అలాగే వుండాలని ఆతీర్మానం స్పష్టంగా ఆనందిద్దంగావకటించింది. ఆతీర్మానాన్నిముఖ్యంగా అతివాదులనబడే సి. సుందరయ్య ప్రమోద్‌దాస్ గుప్తా, పి. రామమూర్తి ఎ. కె. గోపాలన్, రణదివే, నంబూద్రిపాడ్ జ్యోతిబాసు సూర్జిత్ సింగ్‌లు తయారు చేశారు"ని చెప్పుకొన్నారు. (అప్పటికి 1952 కి) చైనాకమ్యూనిస్టుపార్టీ ప్రసంగ పార్టీలపు చీల్చుటకు పిలుపివ్వలేదు, ఆనాటికి చైనా విధానంలో ఎంతటిమార్పు వచ్చిందో దాని దుష్ఫలితాలు భారత ప్రభుత్వంమీద మితవాద అభివృద్ధినిరోధకవర్గాల వత్తిడికి లోనుగావడానికి ఏవిధంగా కారణమైంది పై సంపుటన అర్థం కావడంలేదా దీనంతటికి చైనా అనుసరించే విధానమే కారణం కాదా?

చైనా వివాదంపట్ల వైఖరి

ఇక చైనా ఎడల ఎవరు అనుసరించిన విధానం సరియైనది అంటూ భారత కమ్యూనిస్టుపార్టీ చైనా విషయంలో చేసిన తీర్మానాన్ని శ్రీ పుల్లారెడ్డి ఈ విధంగా చెప్పారు. "చైనాలో శాంతియుత పరిష్కారం కొరకు మన ప్రభుత్వం మన ప్రజల క్షేమం కొరకు మనదేశ క్షేమం కొరకు ప్రత్యక్షంగాగాని, యితర స్నేహ దేశాల ద్వారాగాని, చొరవ తీసుకోవాలని, చైనాతో నిర్ద్వంద్వ సంధి ఒకరు బహిర్గతం చేయకోనుటకు ప్రతిపాదన చేయాలి. అని తీర్మానించారు. అయినా వారు చిత్తశుద్ధితో చేసినది కాదేమి. అందులోనే చైనా ఇండియా యెడల శత్రుభావం కలిగివుందని చెప్పనే చెప్పారు మాకు"మని. శ్రీ పుల్లారెడ్డి గారు చూపెడుతున్న ఆరోపణ. అయితే చైనా ఇండియా యెడల శత్రుభావంతోవుందని చెప్పడానికి అనేక ప్రత్యక్ష కారణాలు, మన ప్రజలు అనుభవం ద్వారా తెలుసుకొన్న విషయాలు అనేకం వున్నాయి. వాటన్నింటిని శ్రీ పుల్లారెడ్డి ప్రజల మనోభావాలనుండి తుడిచివేయడం అసాధ్యం.

కాశ్మీరును పాకిస్థాన్‌కు యివ్వలేనూ అదేరకం తోగలదివదాన్నిమనం పరిష్కరించుకోవాలని అమెరికా మన ప్రభుత్వం పై తెస్తున్న ఒత్తిడి జగద్విదితం అమెరికా తెస్తున్న ఈ ఒత్తిడిని సమర్థించే వారు భారత దేశంలో కనుపడుతారు. అని శ్రీ పుల్లారెడ్డిగారు తన వ్యాసంలో వ్రాశారు. భారత దేశంలో అమెరికా అనుకూల వర్గాలున్నా వుండేవారు చాలా మైనారిటీయేగానీ, అ అమెరికా చేస్తున్న ఈ కార్యానికి చైనా ప్రభుత్వం తన సంపూర్ణ సహకారాన్ని (పాకిస్థాన్; భారత్‌కుమొన్నజరిగినయుద్ధంలో) అమెరికా అయుధాలతోపాటు చైనా అయుధాలు అందజేసినందేమి. చైనా భారతదేశ సరిహద్దు రెండవ యుద్ధరంగాన్ని ఏర్పరచుకుపోవడం కాదా?

మరొక ఉదాహరణ:- శ్రీ నంబూద్రిపా

బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ పాట్లు

కిరాయి గూండాలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి గట్టెక్కాలని ప్రయత్నం

పాట్నా, ఫిబ్రవరి 7

బీహార్‌లో కాంగ్రెసుపార్టీ, ప్రభుత్వ అధికారులను, కిరాయి గూండాలనుఉపయోగించుకొని ఓటర్లను బెదిరించి భయపెట్టి ఎన్నికల్లో కాంగ్రెసును గెల్పించుకోవాలని ప్రయత్నిస్తున్నదని జన సంఘ్ జాతీయ నాయకుడు శ్రీ మహామాయా ప్రసాద్ నిన్హా ప్రకటనికి ఒక లేఖ రాశారు.

ఈ ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించి అయినాసరే కాంగ్రెసును గెల్పించాలని, కాంగ్రెసువాదులు, ప్రభుత్వ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

అందువల్ల పాట్నానగరంలో ఎన్నికల నిర్వహణ బాధ్యతను కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు అప్పగించాలనీ, శాంతిభద్రతల పరిరక్షణబాధ్యతను సైన్యానికి అప్పగించాలనీ ఆయన డిమాండు చేశారు.

పాట్నా నియోజక వర్గంనుండి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సిన్హాపై శ్రీ మహామాయా ప్రసాద్ నిన్హా పోటీచేస్తున్నారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌వారు పోలీసులనూ, హోంగార్డులనూ, గూండాలనూ ఉపయోగించుకొని బలప్రయోగం జరపడం ద్వారా ముఖ్యమంత్రిని ఎలాగో ఒకలాగ గెల్పించాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ జనవరి 26 వ తేదీన పాట్నానగరంలో ఎన్నికల నిర్వహణ జరపడానికి వచ్చిన సందర్భంలో కాంగ్రెస్‌వారు దాదాపు 10 వేల మంది కిరాయి గూండాలను ట్రక్కులలో ఈ నగరంలోకి దించారని ఆయన అన్నారు.

ఈ గూండాల సహాయంతో దొంగ ఓట్లను వేయించడానికి ముఖ్యమంత్రి సదుద్దేశంతో ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌నుండి మహామాయా ప్రసాద్ ప్రభృతులు బహిష్కరణ

బీహార్‌లో జనక్రాంతిదళ్ పేరుతో పోటీ పార్టీ పెట్టిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ నిన్హా, మరో 80 మంది కాంగ్రెస్ నాయకులను బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 6 ఏండ్ల పాటు కాంగ్రెస్ సంస్థ నుండి బహిష్కరించింది.

కలకత్తాలో యిద్దరు బారిస్టర్ల మధ్య పోటీ

కలకత్తా ఫిబ్రవరి 6

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసన సభకు, చారంఘీ నియోజక వర్గం నుండి, కలకత్తా హైకోర్టుకు చెందిన యిద్దరు ప్రముఖ బారిస్టర్లు పోటీచేస్తున్నారు. వీరు అఖండ బెంగాల్‌నాటి రెండు ప్రముఖ కాంగ్రెస్ కుటుంబాలకు చెందినవారు.

వీరిలో ఒకరు సిద్ధాంత శంకర్‌రాయ్ ఈయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

ఈయన, దేశబంధు సి. ఆర్. దాస్, మనుమడు, రెండవ అభ్యర్థి శ్రీ సాధనగుప్తా. ఈయన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. శ్రీ గుప్తా ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, శ్రీ జె.సి. గుప్తాయొక్క మనుడు. వీరితోపాటు జనసంఘ అభ్యర్థిగా, భారతీయ త్రైస్రవుడైన, జార్జి విల్సన్. డి. రోజ్ పోటీచేస్తున్నారు.

ఈ నియోజకవర్గం కలకత్తా మధ్య భాగంలోవుంది. మొత్తం 65122 ఓటర్లు వున్నారు. 1962 లో యీ నియోజకవర్గంలో శ్రీ. సే. మాజీ ముఖ్యమంత్రి డా. బి. సి. రాయ్ ఎన్నికైనారు.

మార్క్సిస్టు అభ్యర్థి జ్యోతిర్మయిబాసుకు గాయాలు

త్రైమండ్ హార్బర్ పార్లమెంటు నియోజక వర్గంనుండి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ జ్యోతిర్మయిబాసుకు గత రాత్రి గారియా చెక్‌పోస్టు వద్ద కొందరు గుండాగులు కొట్టారని యిక్కడకు చేరిన పోలీసుల సమాచారంద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెస్ - మార్క్సిస్టుల మధ్య సంఘర్షణ

ఉత్తర కలకత్తాలో మార్క్సిస్టు పార్టీ - కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జరిగిన సంఘర్షణలో ఒకరు గాయపడ్డారని పోలీసుల కథనం.

ఢిల్లీలో 8 మంది అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

పాతఢిల్లీలో నవాల్ బజార్‌లో, ఈరోజు రాత్రి జరిగిన ఎన్నికల బహిరంగసభ సందర్భంగా జనసంఘ్, కాంగ్రెస్‌పార్టీల కార్యకర్తలమధ్య జరుగబోతున్న సంఘర్షణను పోలీసులు వచ్చి నిరోధించారు.

ఉభయపక్షాలవారు నినాదాలిచ్చారు. శాంతి భద్రతలభంగాన్ని పోలీసులు 8 మందిని అరెస్టు చేశారు. తర్వాత కాశ్మీరు ముఖ్యమంత్రి సాదిక్ ప్రసంగించారు. అంతకు ముందు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ గోపీనాథ్ మీద కొందరు దెబ్బలు దెబ్బలు రాళ్ళు మురిగిపోయిన టోమాటోలు కాట్టారని ఆరోపించారు.

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ రజబ్ బజార్ నిన్న హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు.

యు. పి. ఉద్యోగుల సమ్మె విరమణపై శ్రీ సుకుల్ వాఖ్య

లక్నో, ఫిబ్రవరి 6

ప్రభుత్వం లోగడ ప్రకటించిన రాయితీల కంటె యిప్పుడు కుదిరిన ఒప్పందం మందమే అని ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకుడు శ్రీ సుకుల్ యీరోజు వ్యాఖ్యానించారు.

అయితే, రాష్ట్రంలో నిర్బంధించబడిన తమ సహచరులందరూ విడుదలయి తమ పదవులకు వచ్చే వరకు ఉద్యోగులు విజయోత్సవం జరుపుకోవడం సాధ్యపడదు. ప్రభుత్వం నియమించిన కమిషన్ త్వరలోనే తాత్కాలిక భృతి ప్రకటిస్తుంది. హింసాత్మక ఆరోపణ లున్నవారిపై తన్న మిగతా వారిపై ప్రభుత్వం వర్యలు తీసుకోదు. దీన సరి పేతరం పుచ్చుకునేవారికి శిక్షలు పెరుగుతాయి. లోగడ ఒప్పందంలో యీ అంశంలేదు అని ఆయన అన్నారు.

లోగడనే సమ్మెను జేపరకుగా విరమించుకుంటున్నట్లు కొందరు నాయకులు చేసిన ప్రకటనను ప్రస్తావించి, తప్పుదారి పట్టిన వారిపట్ల మొత్తం ఉద్యోగులపరిస్థితిని భంగపరచ జాలకపోయింది అని ఆయన అన్నారు.

రాష్ట్ర ఉద్యోగుల సమ్మె భారత కార్మిక కోద్యమానికి గొప్ప ఉత్తేజమిచ్చింది. మన దేశ చరిత్రలోనే యిది అపూర్వమైన సమ్మె అని ఆయన అన్నారు.

గత అక్టోబర్‌లోనే ప్రభుత్వం గనుక కరుపుభుత్వం సమస్యపై దర్యాప్తు కమిషన్ నియమించి వుంటే సమ్మె నివారింపబడివుండేది. ప్రభుత్వానికి దూరదృష్టి లోపించిందిఅని ఆయన అన్నారు.

లండన్‌లో కొసిగిన్, విల్సన్ చర్చలు

లండన్, ఫిబ్రవరి 6

సోవియట్, బ్రిటన్ ప్రధానమంత్రులు. కోసిగిన్, విల్సన్‌లు నేటిరాత్రి మూడుగంటల పాటు తాజా అంతర్జాతీయ పరిణామాలపై చర్చలు జరిపారు.

అయితే చర్చల వివరాలు రహస్యంగా వుంచబడ్డాయి. ఉభయులమధ్య 5 సమావేశాలు జరుగుతాయి.

అంతకుముందు మాస్కో నుండి కొసిగిన్ లండన్ వచ్చారు. 5 రోజులపాటు యిక్కడ అధికార పర్యటన జరుపుతారు. విమానాశ్రయంలో ఆయన ప్రసంగిస్తూ అంతర్జాతీయ ఉద్రిక్తతలను తగ్గించవలసిన అవసరం వుందని కొసిగిన్ అన్నారు. మొదటి సమావేశంలో ఉభయులు పూర్తిగా వియత్నాం సమస్య, ఐరోపా భద్రత సమస్యపై చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

తొలి వార్తలు

లండన్, ఫిబ్రవరి 6

అంతర్జాతీయ పరిస్థితులు చాలా తీవ్రస్థాయిలో వున్నాయనీ అందుచేత ఒప్పందం తప్పనిసరి నేడిక్కడ సోవియట్ ప్రధాన మంత్రి అలెక్సీ కోసిగిన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అనేక సాధారణ సమస్యలను పరిష్కరించడంలో బ్రిటన్ అనుకూలమైన పాత్ర వహించగలదని చెప్పారు. కాని ఆయన ఆ సమస్య లేమిటో చెప్పలేదు.

ఇక్కడ కొసిగిన్ జరిపే సంభాషణల్లో తూర్పు - పశ్చిమ దేశాల సంబంధాలైన: వియత్నాం సమస్య, నిరాయుధీకరణ, యూరప్ భద్రత, వాణిజ్యం ప్రధాన సమస్యలుగా వుంటాయి.

లండన్ దక్షిణంగావున్న గాట్విక్ విమానాశ్రయంలో నుండు విడుదలగా వున్నందున హీత్రో విమానాశ్రయానికి కొసిగిన్ విమానం మళ్ళించబడింది.

కొసిగిన్ తన పాత మిత్రుడనీ, రాజకీయ వేత్త అనీ, ఆయన తన వాదాన్ని వినిపించే దమ్ముకు అతి తేలికగాను, ఉదేశం లేకుండాను వ్యవహరిస్తారనే విషయం వ్యక్తిగతంగా తనకు తెలుసునని, ఆయన హృదయం చాలా మంచిదనీ బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రకటించారు.

టాంజానియాలో బాంకులు జాతీయం

అధ్యక్షులు నైరేరీ ప్రకటన

దార్ ఎస్‌సలామ్, ఫిబ్రవరి 6

టాంజానియా ప్రభుత్వం దేశంలోని బ్యాంకులన్నింటినీ నేడు జాతీయం చేసింది.

టాంజానియా ప్రభుత్వం ఆకస్మికంగా చేసిన ఈ నిర్ణయం ఆ దేశంలోని భారతీయ బ్యాంకులైన "బ్యాంక్ ఆఫ్ బరోడా" "బ్యాంక్ ఆఫ్ ఇండియా" శాఖలకు కూడా వర్తిస్తుంది.

"బ్యాంక్ ఆఫ్ బరోడా" శాఖలు మూడు, "బ్యాంక్ ఆఫ్ ఇండియా" శాఖ ఒకటి టాంజానియాలో వున్నాయి.

బ్యాంకులను జాతీయం చేసే నిర్ణయాన్ని అధ్యక్షులు నైరేరీ ప్రకటించారు.

జాతీయం చేయబడిన బ్యాంకులకు నష్ట పరిహారం చెల్లించబడుతుందని నైరేరీ వివరించారు.

జాతీయం చేయబడిన బ్యాంకులను నిర్వహించే అధికారం ఆర్థికమంత్రికి అప్పగించారు.

టాంజానియా సమైక్య భారత కార్మిక కోద్యమానికి గొప్ప ఉత్తేజమిచ్చింది. మన దేశ చరిత్రలోనే యిది అపూర్వమైన సమ్మె అని ఆయన అన్నారు.

గత అక్టోబర్‌లోనే ప్రభుత్వం గనుక కరుపుభుత్వం సమస్యపై దర్యాప్తు కమిషన్ నియమించి వుంటే సమ్మె నివారింపబడివుండేది. ప్రభుత్వానికి దూరదృష్టి లోపించిందిఅని ఆయన అన్నారు.

హరిజనవాడ దగ్ధం

కాపులయిలింద్రపర్రులో ఘోర అగ్నిప్రమాదం

తణుకు, ఫిబ్రవరి 6

పెనుగొండ నియోజక వర్గంలోని కాపుల ఇలింద్రపర్రు గ్రామ హరిజనవాడలో నేటి సాయంత్రం 4 గంటలకు గొప్ప అగ్ని ప్రమాదం సంభవించింది.

సుమారు 150 యిళ్ళు దగ్ధమై పోయినవి. ఆస్తి నష్టం సుమారు లక్ష రూపాయలవరకు వుంటుంది. నిరాశ్రయులైన అగ్నిబాధితులకు రక్షణం సాయం అందించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వంకా సత్యనారాయణగారు తంతు లిచ్చారు.

పాటిల్ ముఠా దుర్బుద్ధి

మహారాష్ట్ర జనసంఘ కార్యదర్శి ఖండన

బొంబాయి, ఫిబ్రవరి 6

ఈనాడు బొంబాయి వార్తా సంస్థకు నిమోజకవర్గంనుండి తమ పార్టీ అభ్యర్థి ని ఉపసంహరించుకొన్నారన్న వార్త సరి. మహారాష్ట్ర ప్రదేశ్ జన సంఘ ప్రధాన కార్యదర్శి నేడొక ప్రకటన యిచ్చి ఖండించారు. ఈ నియోజకవర్గంలో, వి. కె. కృష్ణమేనన్, బార్దేశ్ పోటీ చేస్తున్న విషయం పాతబడిన విషయమే. జన సంఘ అభ్యర్థిగా ప్రొఫెసర్ యం. ఆనాస్కర్ పోటీ చేస్తున్నారు.

ఈ కాన్యభాండాయి నియోజక వర్గంలో, జనసంఘ అభ్యర్థిని ఉపసంహరించుకొన్నారని పత్రికలలో ప్రకటింపబడిన వార్తలను దుర్బుద్ధితో ప్రచురించారని ఆయన తన ప్రకటనలో తెలిపారు.

యస్. కె. పాటిల్, అజన, ఇటీవల యీ వర్గాలకు పాంపబడుతున్నారని ఆనాస్కర్ మీద తాపిటూ గెలువలేమని యీ ఎత్తుగడలు పన్నుతున్నారని అన్నారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఎ. పి. అవతారం అధ్యక్షత వహించారు. ఆర్. టి. సి. వైద్య ఉద్యోగులు, యితర సంఘాల ప్రతినిధులు విద్యుత్ కార్మికుల ఆందోళనను సమర్థిస్తూ మాట్లాడారు. వారి న్యాయమైన సమ్మె పోరాటంపట్ల తమ సంపూర్ణమద్దతును వ్యక్తం చేశారు.

క్వీచే రాష్ట్రంలో మావో ముఠా ఓటమి

మధ్యచైనాలో మావో యిష్టులపై సైన్యం కాల్పులు జరిపినట్లు రెడ్‌గార్డుల ఆరోపణ

పెకింగ్, ఫిబ్రవరి 6

మధ్య చైనాలో మావోయిస్టులపై చైనా సైన్యం కాల్పులు జరిపినదని రెడ్‌గార్డులు ఆరోపిస్తున్నారు.

హునాన్ రాష్ట్రంలోని సైనికాధికారి తన ఆధీనంలోని సైన్యాన్ని వినియోగించి, మర తుపాకులతోను, సాయుధ శకటాలతోను విప్లవకరప్రజానీకాన్ని మారణహోమం సాగించినట్లు రెడ్‌గార్డులు జారీ చేసిన పోస్టర్లలో ఆరోపించారు.

షాంటుంగ్ రాష్ట్ర రాజధాని టైమోలోని సైన్యం మావో వ్యతిరేకులకు వత్తాసుగా నిలిచినట్లుగా కూడా రెడ్‌గార్డులు పేర్కొంటున్నారు.

సాంస్కృతిక విప్లవంలో సైన్యం పాల్గొనాలని గత మాసంలోమావో ఆదేశించిన పిమ్మట, రెడ్‌గార్డులు సైనికాధికారులను బాహాటంగా విమర్శించడం ఇదే మొదటిసారి.

మంచూరియాలో మావోయిష్టులకు సైన్యం వత్తాసు

మంచూరియాలోని పారిశ్రామిక పట్టణమైన హార్బిన్‌లో 7 సైనిక దళాలు మావోయిష్టులకు వత్తాసుగా రంగంలోకి దిగి, కమ్యూనిస్టువ్యతిరేక కార్యాలయంపై దాడిచేసి, కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేసినట్లు, తూ ఫుటన జనవరి 24 న జరిగినట్టు పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

షాంఘైలో ప్రతిఘటన

షాంఘైలో అధికారం తమ చేతనైనట్టు మావో ముఠా గత మాసంలోనే ప్రకటించినప్పటికీ, ఆ నగరంలో ప్రతిఘటన యిప్పటికీ కొనసాగుతూనే వున్నట్టు నేటి పెకింగ్ రేడియో ప్రసారాన్నిబట్టి స్పష్టపడుతున్నది.

షాంఘై పరిసర ప్రాంతాలలో విప్లవకర ప్రజాసామాన్యం "తీవ్రమైన పోరాటాన్ని" కొనసాగిస్తున్నదని ఆ రేడియో పేర్కొన్నది.

మావో వ్యతిరేకులు ప్రజలను కొత్తగా రెచ్చగొట్టారని, ప్రజల మధ్య సంఘర్షణలను సృష్టించారని ఆ రేడియో పేర్కొన్నది.

క్వీచౌ రాష్ట్రంలో మావో ముఠా వైఫల్యం

క్వీచౌ రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి మావో ముఠా జరిపిన ప్రయత్నం పూర్తిగా విఫలమైనట్లు నేడు పెకింగ్ రేడియో అంగీకరించింది.

ఆ రాష్ట్రంలోని ప్రజాసంఘం లన్నింటి నాయకత్వం మావో వ్యతిరేకుల చేతుల్లోకి పోయిందని, చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల ప్రకారం తాము వ్యవహరిస్తున్నట్టు మావో వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారని ఆ రేడియో తెలిపింది.

కార్మికులకు అధికవేతనాలు, జీవన స్థితిగతులను పెంచగువర్గం వంటి ఆర్థిక నినాదాలతో వారు ప్రజలను తమ వైపునకు త్రిప్పుకొనగలిగారని ఆ రేడియో వివరించింది.

క్వీచౌ రాష్ట్రంలోని మావో వ్యతిరేకులందరిని తుడిచిపెట్టివేయాలని పెకింగ్ రేడియో ఆదేశించింది.

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కాబోయే నైతిక విభాగం బ్యూరో ఆదేశాలను, క్వీచౌ రాజధాని క్వీయాంగ్ నగరకమ్యూనిస్టుకమిటీ ఆదేశాలను పాటించవద్దని పెకింగ్ రేడియో పేర్కొన్నది.

క్వీచౌ రాష్ట్రంలో మావోముఠా కేంద్ర కార్యాలయాన్ని నిన్న మావో వ్యతిరేకులు ఆక్రమించుకొన్నారని, చైనా సైన్యానికి చెందిన ఆయుధగారాలను దోచుకున్నారని ప్రభుత్వ అధికార పత్రాలను కైవసం చేసుకొన్నారని పెకింగ్ రేడియో తెలిపింది.

పెకింగ్, షాంఘై, టీన్‌సిన్, మంచురియా ప్రాంతాలలో మాత్రమే శక్తినంతా కేంద్రీకరించి పనిచేయాలని మావో తన అనుచరవర్గానికి ఆదేశాలు పంపించినట్టు జపాన్ పత్రికలు తెలుపుతున్నాయి.

క్వీయిచౌ మండలంలో మావో వ్యతిరేకుల అరెస్టుకు ఆదేశాలు

పెకింగ్ ఫిబ్రవరి 6

క్వీయిచౌ మండలంలో, అధికారం హస్తగతం చేసుకొన్న తర్వాత, మావో సిద్ధాంత ముఠా వ్యతిరేకులను అరెస్టుచేయవలసిందిగా మావో అనుకూల ముఠా నేతలు యిచ్చివేశారు.

ఈ విషయాన్ని నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

క్వీయిచేలో, ప్రాంతీయ పార్టీ కమిటీ, మున్సిపల్ పార్టీ కమిటీ, వాయువ్య చైనా కమ్యూనిస్టుపార్టీ బ్యూరోలు, సాంస్కృతిక విప్లవం మీద మీటింగులు చేసిన ఆదేశాలన్నీ చెల్లనేరవనిగూడా వీరు తెలిపారు.

తనసంస్థలు, బూర్జువా అభివృద్ధి నిరోధక పంథాను అనుసరిస్తూ దానిని అంటిపెట్టుకొని అమలు సమర్థిస్తున్నాయని ఆరోపించారు.

పాశ్చాత్యేతర దేశాలలో పూర్తిఅధికారాలతో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయాలని, మావోసేటుంగ్ ముఠా యీ ప్రాంతాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత, ఫిబ్రవరి 3 న ఒక ఆదేశం ఇచ్చింది. ప్రజాతంత్ర పద్ధతిలో, ఈ కమిటీ సభ్యులను, నియమించడం, ఎన్నుకోవడం జరగాలని తెలిపింది.

మావోసేటుంగ్ జోక్యం సూర్యకర్మం క్రింద, నూతన విప్లవ సమాజాన్ని క్రమేణా ఏర్పాటుచేయాలని యీ కమిటీ తెలిసింది.

జూయికిన్ నగరానికి రెడ్‌గార్డుల ప్రయాణం

విప్లవ సాంప్రదాయక విషయాలను నేర్చుకొనడానికి, చైనా విప్లవానికి ప్రధాన స్థానమైన జూయికిన్ నగరానికి ప్రజా చైనా అన్ని ప్రాంతాల నుండి రెడ్‌గార్డులు మందలు మందలుగా వస్తున్నారని, నానకింగ్ నుండి నవ చైనా వార్తా సంస్థ నిన్న యిక్కడ ప్రకటించింది.

ఈ నగరంనుండే 1934 లో, రెడ్ ఆర్మీ మహాయాత్ర ప్రారంభించింది.

రెడ్‌గార్డులు జూయికిన్‌కు నడిచివస్తూ రెడ్ ఆర్మీ అనుభవించిన కష్టాలు ఎలాంటివో తెలుసుకోవడానికి వీలుగా నీటిలో తడుస్తూ పర్వతాల ప్రాంతాలు, వస్తున్నారని యీవార్తా సంస్థ ప్రకటించింది.

జెక్ - సోవియట్ ఏకీభావం

చైనా పరిణామాలపై ప్రాగ్‌లో బ్రెజ్నెవ్ జరిపిన చర్చల ఫలితం

లండన్, ఫిబ్రవరి 6

చైనాలోని పరిణామాలపై ప్రాగ్‌లో చెకోస్లొవేకియా కమ్యూనిస్టు పార్టీ నాయకులతో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ జరిపిన చర్చలఫలితంగా పూర్తి ఏకీభావం కుదిరినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఈ చర్చలు నేడు ముగిసినవి.

మాస్కో పౌరుల నిరసన ప్రదర్శన

చైనా దౌత్య కార్యాలయం ముందు

మాస్కో, ఫిబ్రవరి 6

పెకింగ్‌లో తమ పౌరులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసన తెలుపుతూ మాస్కోలోని చైనా దౌత్యకార్యాలయం ముందు సోవియట్ కార్మికులు, పౌరులు నేడు శాంతియుతంగా ఒక ప్రదర్శన జరిపారు.

ఎలాంటి అవాంఛనీయ పరిణామాలకు ఆస్కారం లేకుండా సోవియట్ ప్రభుత్వం ముందుగానే అక్కడ తగు బందోబస్తు చేసింది.

ప్రదర్శకులు అందజేయ ప్రయత్నించిన ఒక నిరసన పత్రాన్ని పుచ్చుకోడానికి చైనా దౌత్య అధికారి నిరాకరించారు.

పెకింగ్‌ను నరకంగా మార్చినమావోముఠా

మాస్కోకు తిరిగి వచ్చిన సోవియట్ వనిత ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 6

"పెకింగ్ నగరం నేడొక మహానరకంగా మార్చివేయబడింది" అని చైనానుంచి తిరిగి వచ్చిన సోవియట్ దౌత్యోద్యోగి భార్య ఒకరు నేడిక్కడ తెలిపారు

పెకింగులోని సోవియట్ రాయబార ఉద్యోగుల కుటుంబాల సభ్యులు 100 మంది నేడిక్కడకు చేరారు

వారు విమానంలో నుంచి దిగుతుండగా, వారి బంధువులు ఆతృతలతో తమ ఆప్తులకు స్వాగతం చెప్పి, కౌగలించుకొని, ముద్దాడారు. ఈ దృశ్యం చూస్తుంటే, రణరంగం నుంచి తిరిగి వచ్చిన సైనికులకు యిచ్చే స్వాగతం గుర్తు వస్తోందని ఒక సోవియట్ అధికారి వ్యాఖ్యానించారు.

పెకింగ్ విమానాశ్రయంలో తన సోవియట్ స్త్రీలు, పిల్లలు నేలపై ప్రాకుతూ, విమానం దాకా వచ్చి విమానం ఎక్కవలసి వచ్చింది.

"ఆ మహా నరకంనుంచి బయట పడినందుకు మేము సంతసిస్తున్నాము. పెకింగ్‌లో పరిస్థితి మహాభయానకంగావుంది"అని ఒక సోవియట్ మహిళ అన్నారు.

పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంనుంచి దౌత్యఉద్యోగుల కుటుంబాలు బస్సులో విమానాశ్రయానికి వస్తుండగా, రెడ్‌గార్డులు అడ్డుకున్నారు. అప్పుడు తలుపులు నెట్టుకొంటూ లోపలకు ప్రవేశించారు. బస్సులో జనాన్ని ఇటు అటూ దొర్లించారు. నిన్న సోవియట్ రాయబారులు, "హూలిగాన్లు, మీ తోలుబొమ్మలవల్ల నా కోటు చిరిగిపోయింది" అని రెడ్‌గార్డులకు చూపించారు.

సోవియట్ పౌరుల పెట్టెలపై తమ యిష్టమొచ్చిన నినాదాలను రెడ్‌గార్డులు రాశారు. (క్రెమ్లిన్‌ను తరిమేయాలి' "కోసిగిన్‌ను తరితేయాలి" వంటి నినాదాలు వాటిపై రాశారు.

"విమానాశ్రయంలో దారికడ్డుపుల రెడ్‌గార్డులు విడిక్కు దిగించి మాపై విరుచుకపడుతున్నట్టు అరిచారు మా బిడ్డలను నెమ్మదిగా నడుపుకుంటూ మేము విమానం దగ్గరకు వచ్చాం పనికంచులు విమానంలో ఎక్కేవరకు విడువలేదు. గుండెలు బిగపట్టుకొన్నాము" అని ఒక సోవియట్ మహిళ తమ అనుభవాన్ని వివరించింది.

దారుణదృశ్యం

పెకింగ్, ఫిబ్రవరి 6

మాస్కోకు తిరిగి వెళ్తున్న సోవియట్ దౌత్యోద్యోగుల కుటుంబాలను రక్షణగా సోవియట్ దేశాల దౌత్యోద్యోగులు, కొందరు పాశ్చాత్య దౌత్యోద్యోగులు నేడు విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయంలో వారు చేతులు కట్టుకొని రక్షణగా నిలబడ్డారు.

ఫ్రెంచి రాయబారి జీన్ సాయిను రెడ్‌గార్డులు క్రింద పడద్రోశారు. పోలిష్ రాయబారి కారుపై జాతీయ చిహ్నాన్ని పెకికి వేశారు.

లీషావోచీ పదవీచ్యుతి

జపాన్ పత్రిక కథనం

టోక్యో, ఫిబ్రవరి 6

లీషావోచీ, చెంగ్‌సియావోపింగ్‌ను కేంద్రంలోని వారి పదవులనుండి తొలగించి వేశారని టోయిరు సింబున్ అనే జపాన్ పత్రిక నేడు తెలిపింది (లీషావోచీ చైనా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షులు. టెంగ్ సియావోపింగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి.)

మావో వ్యూహం

టోక్యో, ఫిబ్రవరి 7

పెకింగ్, షాంఘైటీన్‌స్టీన్,మంచూరియా ప్రాంతాలను మావోయిస్టు దుర్గాలుగా చేసుకొని, అక్కడనుండి ఈ సంవత్సరాంతానికి తమ ప్రాబల్యాన్ని చైనా దేశమంతటికీ విస్తరింపచేయాలన్న వ్యూహంతో మావో ముఠా పని చేస్తున్నట్టు తెలుస్తున్నది.

మావో వ్యూహాన్ని మావో సహచరుడు, చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు చాంగ్‌చున్ చియావో వెల్లడించారని జపాన్ పత్రికలు ప్రకటించినవి.

సుమారుమైన వైరుతి చైనా పాంతంలో మావో వ్యతిరేకుల ఆధీనంలో వున్నట్టు తెలుస్తున్నది.

సాంస్కృతిక వారసత్వంపై తిరుగుబాటు

రెడ్‌గార్డు ఉద్యమంపై శ్రీ రణదివే వ్యాఖ్య

కొట్టాయం, ఫిబ్రవరి 6

చైనాలో యీ నాడు జరుగుతున్న సాంస్కృతిక విప్లవం, అధికారంకోసం జరుగుతున్న పోరాటంకాదు. అది వారు తమ పాత సాంస్కృతిక వారసత్వానికి వ్యతిరేకంగా జరుపుతున్న 'మహోన్నతమం' అనిహర్షిస్తున్నట్టు సి. టి. రణదివే నేడిక్కడ వ్యాఖ్యానించారు.

చైనా గురించి వస్తూన్న వార్తలన్నీ లోపాలు ద్వారా వస్తున్నవే. అందుకని అవి పక్షపాత పూరితంగా వుంటున్నవి. ఆ వార్తలకు పెకింగ్‌లో వెలువడుతున్న మావో వ్యతిరేక పోస్టర్ల ఆధారం. ఇవి చైనాలో మావో ప్రత్యర్థులకు భావప్రకటనా స్వాతంత్ర్యం వుందని సూచించుతుంది.

ఆంధ్రప్రభ అనుచిత ప్రకటన

విద్యుత్ ప్రసారానికి అంతరాయంకల్పించారనడం కట్టుకథ

సుండపేట, ఫిబ్రవరి 6

విద్యుచ్ఛక్తికి ఎవరో దుంగలు అంగరాయం కలిపింతగా, ఇంజనీర్లు కలగజేసుకుని విద్యుత్ లైను సరిచేసి విద్యుత్తును పునరుద్ధరించారని, నేటి ఆంధ్రప్రభలో ప్రకటించిన వార్త కేవలం అసత్యం. ఆధారరహితమూను.

రామచంద్రపురంచుట్టుపట్ల గ్రామాల్లో ఫిబ్రవరి 2,3 తేదీలలో విద్యుచ్ఛక్తి నిలిచిపోయింది. తిరిగి రాలేదు. అందువల్ల ప్రజలకు ఎంతో యిబ్బంది కలిగింది. ఇక్కడ విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె 9వ రోజు శాంతియుతంగా కొనసాగుతోంది. కార్మికుల డిమాండును పరిష్కరించడానికి సమ్మె కొనసాగించడానికి వారు నిర్ణయించుకున్నారు.

(వి. వి.)

ఉపస్థానియాయినవర్సిటీ మాజీ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ రజబ్ బజార్ నిన్న హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు.

అమెరికా విమాన స్థావరంపై గెరిల్లాదాడి

సైగాన్, ఫిబ్రవరి 7

బిన్‌దిన్ రాష్ట్రంలోని అమెరికా అశ్వక దళ విమాన స్థావరంపై నేటిఉదయం వియత్కాంగ్ గెరిల్లాలు దాడి జరిపి అమెరికన్ యుద్ధ విమానాలకూ, సైనిక బలగాలకూ భారీనష్టంలు గడేశారు.

ఈ విమాన స్థావరంపై గెరిల్లాలు మోర్టార్లతోను, మరతుపాకులతోను 90 నిమిషాలపాటు దాడిజరిపి 30 రౌండ్లకు పైగా మోర్టారు గుండ్లవర్షం కురిపించారని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

విజయవాడ 19 వ వార్డులో సైకిల్ ప్రదర్శన

శ్రీ రాజగోపాలరావు విజయాన్ని కాంక్షిస్తూ

విజయవాడ, ఫిబ్రవరి 6

విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని దాసాజీపేట (19 వ వార్డు) లోని 190 మంది కార్యకర్తలు నేటి సాయంత్రం నియోజక వర్గంలోని కొన్ని ప్రధాన వీధులలో సైకిల్ ప్రదర్శన జరిపారు.

'భారతకమ్యూనిస్టుపార్టీ జిందాబాద్''కంకి కొండవీటి గుర్తు చైనే మన ఓటు ముద్ర' 'శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుకే మన ఓటు' అని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ఎర్నాకుళంలో హెచ్. ఎం. టి. కార్మికులపై లాఠీఛార్జి

ఎర్నాకులం, ఫిబ్రవరి 6

నేటి ఉదయం యిక్కడి ప్రభుత్వ పరిశ్రమ అయిన హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో సమ్మె చేస్తున్న కార్మికుల్ని చెదరకొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు.

ఉదయం షిఫ్టుకి మేనేజిమెంటు అనుకూల కార్మికులు ఫ్యాక్టరీలోకి ప్రవేశింపబోతుండగా సమ్మె చేస్తున్న కార్మికులు వారిపైన, పోలీసులపైన రాళ్ళు రువ్వారనీ, అందుకు లాఠీఛార్జి చేయవలసివచ్చిందనీ పోలీసులు చెప్పుతున్నారు.

సమ్మె చేస్తున్న ఆరుగురు కార్మికుల్ని పోలీసులు అరెస్టు చేశారు. వారిపై ఇండియన్ పీనల్‌కోడ్ క

ఉస్మానియా విద్యార్థి నాయకుని మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ రంజిత్‌కుమార్ రెడ్డి నేడిక్కడ మరణించారు. నేటి తెల్లవారు జామున 3.30 గంటలకు ఆయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. పెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళారు. కాని ఆయన అక్కడే మరణించారు. తన జీవితాన్ని అంతం చేసుకోడానికి విషం త్రాగినట్లు ఆయన వ్రాసి పెట్టిన ఒక లేఖ ఆయన గదిలో దొరికింది.

శ్రీ రెడ్డి మరణవార్త వినగానే విశ్వవిద్యాలయ విద్యార్థులు పలువురు క్లాసులకు హాజరుకాలేదు. ఆయన వి. ఎస్.సి. రెండవ సంవత్సరం చదువుతున్నారు.

శ్రద్ధాంజలి

హైదరాబాద్ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సదానంద్ రంజిత్ కుమార్ రెడ్డి మరణానికి విచారం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

కేరళలో ముస్లింలీగ్ ప్రముఖుని రాజీనామా

కాలికట్, ఫిబ్రవరి 7

కేరళలో కనన్నూర్ పట్టణం ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ కె. ఎమ్. అబుబోకర్ లీగ్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ముస్లింలీగ్ అసత్యానికి హాని తల్పించే విధానాలను లీగ్ నాయకత్వం అనుసరిస్తున్నదని ఆయన ఆరోపించారు.

1965 లో జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో కన్నూర్ నియోజకవర్గంలో శ్రీ అబుబోకర్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసి, కానసభకు ఎన్నికయ్యారు.

అమెరికాకు దాసోహ మంటున్న కాంగ్రెస్ నాయకత్వం

శ్రీ వి. కె. కృష్ణమీనన్ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

కాంగ్రెస్ నాయకత్వం అమెరికా ఆదేశాలను శిలాక్షరాలుగా శిరసావహించి అమలుజరుపుతున్నతీరు దేశస్వతంత్ర ప్రతిపత్తికి, ప్రజాక్షేమానికి ప్రమాదకరమని, మన లక్ష్యాన్నిగురించి దేశంలో ఏర్పడిన గందరగోళాన్ని సృష్టించడంలోనే కాక దానికి దోహదం చేయడంలో కూడ పెద్ద పాత్రవహించిందని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ యు. యన్. ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు

ఎవరు ప్రధానిగా వుండాలనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలప్పుడు ఎన్నుకూ "బహిరంగ" సమస్యగా వుండనీ, అలాంటి సమస్య భారత దేశంలో తలెత్తడం మన ప్రజాస్వామ్యం దిగజారుతున్నందుకు, లక్ష్యశుద్ధి లేకపోవడానికి మరొక నిదర్శనమని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ చెప్పారు.

"దేశంలోని గందర గోళంలో ఇదొక భాగం. ఈ గందరగోళమే మనకు ఎటు కొన్న ప్రధానమైనజబ్బు. ఈ గందరగోళాన్ని 'సృష్టించి' వ్యాపింప జేయడానికి కాంగ్రెస్ ప్రస్తుత నాయకత్వం ఎంతో పని చేసింది." అన్నారు శ్రీ మీనన్.

శ్రీ కృష్ణమీనన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ఇవ్వడానికి కారణాలు, విదేశాంగ విధానం, ప్రణాళికా విధానం, విదేశీ సహాయంపై ఆధారపడటం, ఇటీవల ప్రకటించబడిన లెఫ్టినెంట్ జనరల్ కౌల్ పుస్తకం మొదలగు అనేక విషయాలపై యు.యన్ ఐ విలేకరి పడిన ప్రశ్నలకు శ్రీ మీనన్ సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో పెత్తనం వహిస్తున్న శక్తులను గురించి శ్రీ మీనన్ ఇలా చెప్పారు.

"కాంగ్రెస్ పార్టీ తీసుకొంటున్న నిర్ణయాల విషయంలో, నేడు ఏర్పడుతున్న పరిస్థితులను దాన్ని వ్యతిరేకించే శక్తులు అధిక్యతనంపొందుతున్నాయి. ఇలాజరగడమేకాక, ఈ పరిణామం క్రమక్రమంగా ఎక్కువ అవుతోంది. దానితో అనేకమంది తరచు నేను చెప్పిమాటలు మర్యాదతో, శ్రద్ధ వహించి వింటున్నప్పటికీ, వ్యక్తిగా నేను పార్టీలో సభ్యుడైన ప్రధానమంత్రి కలుగజేయలేని స్థితికి వచ్చాను.

రెండవది, కొద్దిమంది రాజకీయ నాయకుల మధ్య ప్రాబల్యం బాగా పెరిగింది. 'సిండికేట్' లాంటి అమర్యాదకరమైన మాటలు వాడటానికి నాకిష్టంలేదు. కాని, ఈ మాటలు ప్రచారంలోకి రావటంలో కొంత అర్థముంది. ఇతరులమీద చెల్లుబడి కావడం మీద అటుంచి దాన్ని నల్లుకుకి వినిపించజేసే మార్గమే క్రమక్రమంగా లేకుండాపోయింది.

ఉదాహరణకు రూక విలువ తగ్గింపు సంగతే చూడండి. రూకవిలువ తగ్గింపుపై కాంగ్రెసులో అంటే, నాలాంటివారికి కొంత ప్రభావం కలుగజేయడానికి అవకాశ ముస్తు ఏగ్రూపులో నైనా ఎప్పుడు చర్చ జరిగింది? అది అమలులోకి వచ్చిన రెండు నెలలు తరువాత అని జరిగింది.

ప్రశ్న: మీలాంటి వ్యక్తి కాంగ్రెసుకు చెందిన వారికాదని శ్రీ యస్. కె. పాటిల్ ఇటీవల యు. యన్. ఐ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

సమాధానం: నన్ను గురించి ఏదైనా అన్నప్పుడు ఆ అభిప్రాయాలపై నా అభిప్రాయం నేనెన్నోసార్లు చెప్పడింపను. ఎందుకంటే శ్రీ పాటిల్ పలానా విధంగా చెప్పారని, లేక పలానా విధంగా చెప్పారని మీరను కొంటున్నట్లు నాతో మీరంటున్నారేకాని, ఏసందర్భంలో చెప్పారో ఇటికాక మరేమైనా అన్నారో మీరు చెప్పడంలేదు.

శ్రీ పాటిల్‌తో వ్యక్తిగతంగానాకే కొట్లాటా లేదు. ఆయన అభిప్రాయాలను నేను అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నప్పటికి వాటి పట్ల నాకన్నే గౌరవముందని నేను చెప్పను. ఆయనపట్లనాకు వ్యక్తిగతమైన ద్వేషం లేదు. కాబట్టి ఆయన నన్ను గురించి ఏదో అన్నారని ఇతరులుచెప్పే మాటలను నేను అంగీకరించడం న్యాయంకాదు.

ఆయన నిజంగా అమాట అనేవుంటే, ఆయన నాకంటే ఎక్కువ తెలిసినవాడైనా అయివుండాలి. లేక నాకంటే మూర్ఖుడైనా అయివుండాలి. ఆయన్నుగురించి నేను అభిప్రాయపడవలసింది యిది.

ప్ర: మీరు పార్టీనుండి వైదొలగినందుకు ప్రధాని ఇందిరాగాంధి విచారం వ్యక్తం చేసింది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ లేబర్‌పార్టీకి భారతదేశ బ్రజలని గురించి వివరించడంలో మీరు నిర్వహించిన పాత్రను ఆమె పేర్కొన్నారు.

స: పార్టీ అదే. ఆమె ప్రసంగాలను గురించిన ఎత్రికా వార్తల్ని చూచాను. డిసెంబరు 15 తరువాత ఆమెను చూచే సందర్భం రాలేదు. అటువంటిదేమైనా ఆమె చెప్పివుంటే ఆమె ఔదార్యానికి కృతజ్ఞుణ్ణి.

ఆమె వెలిబుచ్చినట్లు చెప్పబడుతున్న అభిప్రాయాలుతగినదోర్లు వెల్లడింపబడినట్లు అనారాలు లేవు. ఆమె అభిప్రాయాలేమైనా, అవి నాకు ఆమోదయోగ్యంగా వుండి వుంటే. వాటిని ఎవరూ ఖాతరు చేయలేదు. నా రాజీనామా సమస్యను గురించి మాట్లాడడంతో కాలం వృథాచేయడం అట్టే నా కిష్టంలేదు. రూక విలువ తగ్గింపు. మానే, ఎరువులు, ఆహార సమస్యలపై ప్రభుత్వ విధానం, ప్రవ్య ఆర్థిక విధానాలు. వీటిపై నాకూ, మరికొందరికి గల దృక్పథాలలోవున్న భేదాన్ని గురించిమాట్లాడుతాను.

అన్నిటికన్నా ముఖ్యంగా, విదేశీయులు "సలహాలు"ను మనం బానిసల్లా ఏనే తీరుపై అని అవశ్యం శిరసావహించి అమలు జరపవలసిన ఆదేశాలుగా వ్యవహరిస్తూ తనను గుణ్యాంగా వర్ణలు తీసుకొనే పద్ధతిపై మాటాడుతాను.

అంతేగాదు. గతరెండేళ్లుగా ఒక విధమైన నిర్జీవత్వాన్నుమూ, వ్యక్తపట్ల నిర్లక్ష్యం, నపన భావం వెల్లువెత్తుతున్నవి. మౌలిక ప్రాణాల పట్ల, స్వేచ్ఛపట్ల శత్రుసన్నగిలింది.

మూడవది మన విదేశాంగ విధానం, అలీన విధానం అనే మాటను పునర్నిర్మాణ చేయడంలో మాటను అవహేళన చేయడమే. మనది ఇదే మాత్రమూ అలీన దేశం కాదు. ఏదేశాలలోని మనస్సేహితులు, ఒకప్పుడు మనసమానులుగా వున్నవారు మనల్ని మాటి విచారించడమేలేక త్రిపాద మోడంగుమూ వుంది. భారత దేశానికి ఒకప్పుడు మిత్రులుండేవారు. భారతదేశంపట్ల గౌరవమూ అభిమానమూ వుండేవి. మనం నిర్మించుకొన్న దంతా గత రెండేళ్లలో పారపోసుకొన్నాము. స్వాతంత్ర్యానికి పూర్వమూ, గత పది సంవత్సరాలలోనూ మనదాక్షిణాదేశీయులు కలుగజేసిన ప్రభావం నాకు చేతనైనంత చేశాను. ఇంతేగాక విదేశాంగ విషయంలో మన పాత్ర విషాదకరమూ, నిస్తేజమూ. మనం ఎంతోనేరం చేశాము.

అధికారులచే విధానాలపై నిర్ణయాలు

దౌత్య రంగంలో వచ్చిన అవకాశాలను మనం జారవిడుచుకొన్నాము. మనలో విజ్ఞానముంచిన వారికి ద్రోహం చేశాము.

ఈ సమస్యలన్నింటిలోని మన వైఖరిని నిర్ణయించింది. అమెరికా పట్ల మనకు గల భయము అమెరికా మనపైన తెచ్చిన ఒత్తిడే. ఇది తప్పు మరేమీకాదు.

అప్పుడప్పుడు మీలాంటి వల్కాతూపున్నప్పటికి మనది అమ్ముకుతినే దేశమయింది. మనం ఆత్మగౌరవం కోల్పోయాము. ఇతరుల గౌరవమూ కోల్పోయాము.

రెండవది, విధానాలు నిర్ణయించే దార్శనిక వాషింగ్‌టన్‌లోనూ, ఢిల్లీలోనూగల మన అధికారుల చేతికిపోయింది. వారికి విధానాలు నిర్ణయించగలశక్తి సామర్థ్యాలు పుంకివున్నప్పటికీ లేక విధానాలు నిర్ణయించే అధికారం మన రాజ్యాంగబద్ధం వారికి ఇచ్చి వుంటే ఇందుకు నా ఆక్షేపణ ఇంత తీవ్రంగా వుండేదికాదు.

శాస్త్రీచేసిన తప్పు

విధానాలు రూపొందించేపార్శ్వతలను నిర్వహించడానికొక అధికారవర్గాన్ని సృష్టించడం ద్వారా శాస్త్రీజీ పెద్ద తప్పు చేశారు, ఇది చాలా దురదృష్టకరవిషయం.

ఇందువల్ల పార్లమెంటరీ ప్రభుత్వ ప్రతిపత్తి తగ్గిపోయింది.

అతి ముఖ్యమైన విషయాలలో తుది నిర్ణయం చేస్తున్న ఈ అధికారులలో కొంత మందికి అందుకు తగిన అనుభవం కాని, దూరదృష్టికాని, విషయ పరిజ్ఞానం కాని, మన రాజ్యాంగ చట్టంలోని ఆదర్శాలు పట్ల భక్తిగాని లేదు.

కాబట్టి మన విదేశాంగ విధానం 'విదేశాలతో మన సంబంధాలను' మన దేశ ప్రతిపత్తిని ప్రస్తుత దుస్థితికి తెచ్చింది. స్వాతంత్ర్యానంతరం 15 ఏళ్ళలో సాధించబడినదంతా పటాపంచలయింది.

ప్రశ్న: ఈపరిణామం ఎప్పుడుప్రారంభమయిందనీ మీ భావం.

స: పండిట్‌జీ మరణానంతరం కొంతవరకు ఈ కుళ్లు ప్రారంభ మయిందని నేనను కొంటున్నాను. కాని అంతకుముందే ఒకవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తూవుండటం మరొవైపు దైనా దండయాత్ర ప్రభావం అడేనమయంలో అమెరికన్ మన కష్టాలను ఉపయోగించుకో నారంభించడం దాని సహాయము సలహాయమనంఅంగీకరించడంఇవన్నీప్రధానమైన నిష్కర్షమైన మార్పులని చెప్పవలసి వుంది. అమెరికా మన అవసరాలను పూర్తి స్వప్రయోజనాలకు వినియోగించుకొన్నది."

తరువాత జనరల్ కౌల్ పుస్తకంపై ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ కౌల్ తన పుస్తకంలో వాస్తవాలని చెప్పిన విషయాలు నిజంలో ఆయన అభిప్రాయాలనీ, అసలు విషయాలు ప్రధాని నెహ్రూకు తాను ఏంపిన రాజీనామా లేఖలో స్పష్టంచేశాననీ శ్రీ మీనన్ అన్నారు.

జనరల్ కౌల్ తన పుస్తకంలో చెప్పినట్లు జనరల్ చౌదరి స్టేట్స్‌మెన్ పత్రికకు సైనిక వ్యాఖ్యాతగావున్న విషయం మీకు తెలుసునా? అని ప్రశ్నకుతనకా సంగతి తెలియదనీ, ఆ సంగతి తనకు తెలిసే వుంటే తగిన చర్య తీసుకొని వుండే వాడినని అన్నారు.

ప్రణాళికా కమిషన్

ప్రశ్న: ప్రణాళికా సంఘాన్ని పునర్నిర్మించాలని మీరు కోరుతున్నారా?

స: అవి స్వల్ప విషయాలు ప్రణాళికా సంఘం అయిదు మందితో ఏర్పడ్డా 50 మందితో ఏర్పడ్డా, దేనికోసం ప్రణాళికారచన, ఏలక్ష్యంతో ఏ నిర్మాణ సంబంధమైన మార్పులు మనం చేస్తున్నాము అనేదే అసలు సమస్య.

ప్రస్తుత ప్రణాళికాసంఘ్రి దేశానికి విపత్కరంగా పరిణమించాయి. ప్రణాళికా సంఘానికి నందాజీ ఉపాధ్యక్షులు అయినప్పుడే ఈ క్షీణస్థితి ప్రారంభ మయింది. అయితే ఇందుకు నేను నందాజీ వ్యక్తిగతంగా బాధ్యుడని చెప్పను, మొత్తం లక్ష్యమేమిటనే దానిపై గందరగోళంఏర్పడడం పలానా లక్ష్యంపైపుడు దేశాన్ని నడిపించాలనే భావం లేకపోవడంవల్ల ఏర్పడిన నష్టం కాగితాలను నింపడంవల్ల అనేకమంది మనుషులను నియమించడంవల్ల భర్తీ చేయలేము.

వివిధ వ్యక్తులు ఒక విధమైన ప్లానింగ్ కాబినెట్ మంత్రులుగా వ్యవహరిస్తున్నట్లు చెప్పబడేవారు, వారికి కొన్ని పోస్టుపోర్టుఫోలియోలు ఇవ్వబడ్డాయి. అయితే కమిషన్ చురుకుదనం లక్ష్యశుద్ధి కోల్పోయింది విదేశీ సహాయంపై ఆధారపడజేశింది. వివరణ నేను ఆ ప్రణాళికాసమయం దాని ప్రత్యేకతలు గా తయారయింది.

ప్ర: ప్రస్తుత నాయకత్వం తగినంత క్రియాశీలంగా లేదని మీ అభిప్రాయమా?

స: లేదు. అన్నిస్థాయిలలోనాయకత్వమూ అంటే, ప్యాక్టరీల్లోను, సెక్రటేరియట్‌లోను గలవారిని కూడా ఇందులో చేరుస్తున్నా నన్నమాట వీరికి ఒకరికొకరు ఒకరికి గౌరవం వుండాలి. వారికిలక్ష్యాన్ని గురించిఅవగాహన, ప్రజలతో తాదాత్మ్యం వుండాలి. నేను ప్రభుత్వంలో వున్నప్పుడుప్రధానంగా చేశాక్రి ప్రయత్నించాను.

ప్ర: మీరు పార్లమెంటుకు ఎన్నికై నే రేపటం వ్యక్తిగానే మిగిలి పోతారు కాబట్టి ఏమిచేయాలనుకు?

స: ప్రస్తుతం నేనుఎన్నికల సంగతి చూడబలసివుంది. అదంతా పార్లమెంటు స్వభావంపై ఆధారపడివుంది. పార్లమెంటు ఎలావ్యవహరిస్తుందనే దానిపై ఇంకా అనేక అంశాలపై ఆధారపడివుంది. నేను పార్లమెంటులోవున్న అయినవున్నా మనకాలాన్నంతా దేశస్వతంత్రత. ప్రజాస్వామ్యం, రిపబ్లిక్ వీటికి కట్టుబడివుంటానని అన్నాను.

ప్ర: భారతదేశంలో నియంతృత్వం వస్తుందనే భయం మీకు వుందా? అంటే సైనిక నియంతృత్వమని నా భావం.

స: మన రాజ్యాంగచట్టాన్ని రద్దుచేస్తే తరువాత ఏమివస్తుందో ఎవరూ చెప్పలేరు. ప్రజాతంత్రవాదులు కాని కొందరు ప్రజాస్వామికాన్ని గురించి వెలిబుచ్చే అభిప్రాయాలు చాలా ప్రమాదకరమైనవి. ఇది పాకిస్థానికి దారితీయవచ్చు.

ప్ర: కాంగ్రెస్ నాయకులు ఆ మధ్య జరిగిన ఎన్నికల తరువాత ప్రధానమంత్రి పదవికి ఏకైక అభ్యర్థిని బాహాటంగా నమర్థిస్తున్నారు. దానిపై వ్యాఖ్యానిస్తారా?

స: ఈ సమస్యపై నేను వ్యాఖ్యానించవలసిలేదు. ఎందుకంటే ఇది పరిపాలించే పార్టీకి లేక గ్రూపులకు సంబంధించిన సమస్య. నేను పార్టీ బయటవున్నాను, కాబట్టి ఆ సమస్యపై నిర్ణయానికి రావటానికి నేను తోడ్పడను,

అయితే, సిద్ధాంత రీత్యా చెప్పవలసి వచ్చినప్పుడు ఆ దాపున పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థను నియమిస్తాను.

పార్లమెంటరీ పరిపాలన వ్యవస్థ అసఫలమవుతున్న దేశంలో ఎన్నిక లప్పుడుగాని, లేక ఎన్నికల ముందుగాగాని ఏపార్టీవ్యక్తి ప్రధానమంత్రి అవుతారనే సమస్యపైననేవాద ప్రతివాదాలు జరుగుతాయి.

ఒక పార్టీలో ఎవరు ప్రధాన మంత్రిగా వుండాలనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ బహిరంగంగా చర్చించే సమస్య కాదు. కాని భారత దేశంలో ఇది సమస్య అయింది. క్షీణస్థితికి, లక్ష్యశుద్ధి లేకపోవడానికి ఇది మరొక నిదర్శనం. మన గందరగోళంలో భాగమే ఇది. ఈ గందరగోళం మన ప్రధానమైన జబ్బు. ప్రస్తుత నాయకత్వం ఈ గందరగోళాన్ని సృష్టించడానికి, దానికి దోహదం చేయడానికి చాలా చేసింది.

అరబ్ రిపబ్లిక్ సైనికాధికారిచే విక్రాంత్ సందర్శన

బొంబాయి, ఫిబ్రవరి 6

భారతదేశంలోని రక్షణ పరిశ్రమలను సందర్శించడానికి వచ్చిన ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాన సైనికాధికారి జనరల్ మహమ్మద్ ఫౌజీ నేటి ఉదయం బొంబాయిలోని నిమిత్త వాహక నౌక విక్రాంత్‌ను సందర్శించారు. ఆయన భారతదేశంలో 15 రోజులు వర్తమిస్తారు.

బొంబాయి ఫ్లాగ్ ఆఫీసరు రేర్ అడ్మిరల్ ఆర్. యస్. దావీద్, కమాండర్ జె.యస్. మెహతా, నౌక కెప్టెను జనరల్ ఫౌజీకి ఓడలో స్వాగతం యిచ్చారు. ఆయన ఓడను పరిశీలించినతర్వాత, ఓడలోనే మధ్యాహ్న భోజనం చేశారు.

అరబ్ రిపబ్లిక్ సైనికదళ పతాకాన్ని రేర్ అడ్మిరల్ దేవిడ్ ఫౌజీ బహూకరించారు. దేవిడ్ ఫౌజీకి ఒక పతకం బహూకరించారు.

అంతకుముందు ఫౌజీ ట్రాంబేలోని అణుశక్తి కర్మాగారాన్ని సందర్శించారు. ఆయన నేడే న్యూఢిల్లి వెళ్ళిపోయారు.

కాంబోడియా సరిహద్దులో విమాన దాడులు

సైగాన్, ఫిబ్రవరి 6

కాంబోడియా సరిహద్దులోని 'సైనో' రాష్ట్రం మీద నిన్న అమెరికా విమానాలు పెద్దమొత్తం బాంబులు వేశాయి.

ఈ ప్రాంతం వీక్‌కాంగ్ బలగాలస్థావరమని అమెరికన్‌లు చెబుతున్నారు.

ఈ ప్రాంతంలో నిన్న తమ విమానాలు మూడు విమానవిధ్వంసక శతఘ్నులను నాశనం చేశాయనీ, 35 మంది గెరిల్లాలను చంపివేశాయనీ అమెరికన్‌లు చెబుతున్నారు.

భీమవరంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల సభ

భీమవరం, ఫిబ్రవరి 7

భీమవరంలో పాతబస్టాండ్‌వద్ద శ్రీ యార్లగడ్డి పోలిశెట్టిగారి అధ్యక్షతన గత రాత్రి కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచారసభ జరిగింది.

కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి విమలాదేవి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పాలనలో దేశం ఎన్నివిధాల అధోగతి పాలైనదో వివరించారు.

తరువాత శ్రీ జానిమియా సుబ్బరాజుగారు ప్రసంగిస్తూ ఆంధ్రలో మార్క్సిస్టులు తమ విచ్ఛిన్నకర విధానాలద్వారా కాంగ్రెసు గెలుపునకు ఎలా తోడ్పడుతున్నారో వివరించారు.

మచిలీపట్నంలో, విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో పనిచేస్తున్న కళాకారుడు. వింజమూరి శివరామారావుకు సన్మానం చేశారు.

హోమియోపతి

మీ భవిష్యత్‌ను తీర్చిదిద్దే M. D. H డిప్లొమాపొందుటకు పోస్టుద్వారా హోమియోపతి బోధింపబడును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. ప్రిమియర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి 1222, సెక్టార్ 22 - B, చండీగఢ్. ఇండియాలోకెల్ల పెద్దహోమియోపతి కళాశాల.

మావద్ద ఎస్కార్ట్ - 37 (ఎయిర్ కూల్డు)
ఎస్కార్ట్ - 27 W (వాటర్ కూల్డు)
ట్రాక్టర్లు, వాటియొక్క వ్యవసాయపు పరికరములు
మరియు
'రాజమోహ్' మోటారు సైకిల్సు
లభించగలవు.
అనుమతి పొందిన డీలర్లు:
పద్మా ఏజన్సీస్
మెయిన్‌రోడ్, విశాఖపట్నం - 2
Navin



SOVIET TEXT BOOKS
SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them Prescribed or Recommended by the INDO-SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 560	10-80
The Structure of Atoms and Molecules	Kondratyev	544	8-40
Hand book of Elementary Physics	Koshkin	214	4-25
Introduction to Physics	Kitaigorodsky	719	9-60
Theory of Elasticity	Filonenko - Borodich	378	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavlov and Terentyev	592	8-40
Text book of General Chemistry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	310	7-20
Problems in Mathematical Analysis	Demidovich	400	7-20
General Geology	Lange	300	5-40
Reclemative Social Science	Plyusnin	398	7-20
General Metallurgy	N. Savryukov & others	545	7-00
Metallurgist's Hand book	A. Group of authors	224	6-50
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov	460	7-20
Power Stations and Substations	L. Baptidanov & V. Tarasov	462	7-20
Mine Electrician	Y. Mikheyev & L. Fadbizovich	465	7-20
Materials for Eletrical Engineering	B. M. Tarayev	200	5-40
Electric Slag Welding	B. Paton	365	7-20
Heat Treatement of Metals	B. Zakharov	311	6-50
Heat Treatement	Kamenichny	276	3-60
Production of Ferro-Alloys	Piss	278	6-00
Open Hearth Practice	Bornatsky	340	7-20
Gas Welding & Cutting	Glizamenenko	430	7-20
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Barasukov	302	6-00
Conveyers and Related Equipment	V. Dvachkov & V. Spivakovsky	375	7-20
Structural Design of Sea Going Ships	N. Barabanov	464	7-20
Marine Power Plant	P. Akimov	580	8-40
Marine Auxiliary Machinery and Systems	M. Khetagurov	498	7-20
Mathematical Control Machines	A. Lasktov	380	7-20
Essentials of Crystallography	Y. Flint	226	5-40
A Course of Mineralogy	A. Betekhtin	643	9-60

POSTAGE EXTRA

Order from:

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre : : Vijayawada - 2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, Hyderabad.

ADMARK

కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలకు సమానంగా కంపెనీలవిరాళాలు

వాణిజ్యమండలి కార్యదర్శి వెల్లడి

బొంబాయి, ఫిబ్రవరి 6

గత ఎన్నికలలో కాంగ్రెసుకు, స్వతంత్రపార్టీకి కంపెనీలు 7:3 నిష్పత్తిలో విరాళాలిచ్చాయని, ఈసారి ఎన్నికలలో మాత్రం దాదాపు చెరిసమంగా విరాళాలిస్తున్నాయని భారతీయ వాణిజ్యమండలి కార్యదర్శి సి. యల్. ఫీవాలా నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలోని వివరాలు యిలా ఉన్నాయి:

సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ కాంగ్రెసు, స్వతంత్రపార్టీలకు రెంటికీ ఒక్కొక్క పార్టీకి 2 లక్షల చొప్పున విరాళమిచ్చింది. అసోసియేటెడ్ సిమెంటుకంపెనీ కాంగ్రెసుకు 5 లక్షలు, స్వతంత్రపార్టీకి 4 లక్షలు ఇచ్చింది.

పార్టీలకు మాత్రమేగాక కాంగ్రెసు, స్వతంత్రపార్టీ, జనసంఘాలకు చెందిన కొందరు అభ్యర్థులకు కొందరు ఇండిపెండెంటు అభ్యర్థులకు కూడా కంపెనీలు విరాళాలు ఇస్తున్నట్లు మీవాలా తెలియజేశారు.

ఈ విరాళాలు అనేకరూపాలలో ఇవ్వటం జరుగుతున్నది. కంపెనీలాభనష్టాలు ఖాతాలో దొంగలెక్కలువ్రాయడం ఒకపద్ధతి. కంపెనీ మామూలు ఖర్చులలో భాగమైనట్లు నమోదు చేయటం మరొక పద్ధతి. బొంగల్వల్లనుండి విరాళాలనివ్వటం మరొక పద్ధతి.

1961 ఆగస్టు 1966 మార్చి ఈ మధ్య కాలంలో కంపెనీలు, రాజకీయ పార్టీలకు 1 కోటి 27 లక్షలు విరాళాలిచ్చినట్లు కంపెనీల రిజిస్ట్రారు కార్యాలయం వద్ద నమోదైన లెక్కలద్వారా తెలుస్తున్నది.

నికరాశి లెక్కలు నమోదు కాకుండా, ఉండే మొత్తాలు ఇంకా చాలా ఉంటాయని వాటిని అంచనా వేయటం కష్టమని కంపెనీ రిజిస్ట్రార్ కార్యాలయంలోని ఒక ఉద్యోగి తెలియజేశారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ లోక్ సభకు 511 మంది, రాష్ట్ర శాసనసభలకు 3437 మంది అభ్యర్థులను పోటీపెడుతున్నది. ఒక్కొక్క లోక్ సభ అభ్యర్థి 1 లక్ష రూపాయలను, శాసనసభ అభ్యర్థి 80 వేలను ఖర్చు పెడతాడనే అంచనా ప్రకారం, కాంగ్రెసు పార్టీ ఈ ఎన్నికలలో 15 కోట్ల 2) లక్షలు ఖర్చు చేస్తుందని అంచనా.

అదేవిధంగా లోక్ సభకు 180 మందికి, వివిధ శాసన సభలకు 1000 మంది అభ్యర్థులను పోటీ పెడుతున్న స్వతంత్రపార్టీ 4 కోట్ల 80లక్షలను ఖర్చుచేస్తుందని అంచనా. పై రెండు పార్టీలు ఖర్చుచేసే మొత్తాలలో అత్యధిక భాగం, గుత్తవర్గాల నుండే లభిస్తున్నది.

బొంబాయివెళుతున్న విమానానికిప్రమాదం తప్పిన వైనం

బొంబాయి, ఫిబ్రవరి 6

మెంగళూరునుండి బొంబాయి వెళుతున్న ఐ. ఎ. సి. డకోటా విమానం, పైలట్ కెప్టెన్ యస్. డి. జోషీ తెలివిగా వ్యవహరించడంవల్ల ప్రమాదంనుండి కాపాడబడింది. ఆ విమానాన్ని పూనాలో అలవంతంగా బూమి మీదకి దింపినట్లు నే డిక్కడ తెలియవచ్చింది.

బొంబాయిలోని సాంతాక్రజ్ విమానాశ్రయానికి సుమారు 105 మైళ్ళ దూరంలో ఉండగా, ఆ విమానపు ఇంధనపు టాంకులు రెండూ బాగా కాలుతున్నట్లు తెలుసుకొని, వెంటనే దాన్ని పూనా విమానాశ్రయానికి మళ్ళించి, అక్కడ దింపివేశారు. ఆ విమానంలో 14 మంది ప్రయాణీకులు వున్నారు.

కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభలు

అవనిగడ్డలో 10వ తేదీ బహిరంగసభ

10—2—67 వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అవనిగడ్డలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరుగుతుంది.

అధ్యక్షులు: డాక్టరు గద్దెవెంకటకృష్ణయ్య
ఉపన్యాసకులు: శ్రీ చండ్ర రాజేశ్వరరావు, (భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి). శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ (బందరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి). శ్రీమతి గరికపాటి దుర్గాంబ (అవనిగడ్డ అసెంబ్లీ కమ్యూనిస్టు అభ్యర్థి), శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు (దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి).

నాగాయలంకలో బహిరంగసభ

10—2—67 వ తేదీ శుక్రవారం రాత్రి 9 గంటలకు నాగాయలంకలో బహిరంగసభ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరుగుతుంది.

అధ్యక్షులు: శ్రీ చండ్ర రామలింగయ్య;
ఉపన్యాసకులు: శ్రీ చండ్ర రాజేశ్వరరావు (భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి). శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ (బందరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి). శ్రీమతి గరికపాటి దుర్గాంబ (అవనిగడ్డ అసెంబ్లీ కమ్యూనిస్టు అభ్యర్థి), శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు (దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి).

నాగాయలంకలో సభానంతరం కాజ వరకూ బస్సుకత పుంటుంది.

బందరులో బహిరంగసభ

11-2-67 శనివారం సాయంత్రం 6.30 గంటలకు బందరు మునిసిపల్ పార్కులో.

అధ్యక్షులు:
శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ
ఉపన్యాసకులు:
శ్రీ చండ్ర రాజేశ్వరరావు
(కార్యదర్శి భారత కమ్యూనిస్టుపార్టీ)

జయంతిలో బహిరంగసభ

ఫిబ్రవరి 10వ తేదీ రాత్రి 9 గంటకు
ఉపన్యాసకులు:
శ్రీ దాసరి నాగభూషణరావు
(జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి)
శ్రీ పాటిబండ్